అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక


B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :366 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శనివారం- 30 -ఆగస్టు - 2025

## మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు
# రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే

- ప్రధాని మోదీ, ఆయన తల్లిపై ఓ కాంగ్రెస్ నేత అనుచిత వ్యాఖ్యలు
- స్పందించిన హోం మంత్రి అమిత్ షా- రాహుల్? గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్?

ఢిల్లీ : బిహార్ 'ఓటర్ అధికార్ యాత్ర'లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోదీని, ఆయన తల్లిని దూషించినందుకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డిమాండ్ చేశారు. అసోం గువాహటిలో నిర్మించిన రాజ్‌భవన్ బ్రహ్మపుత్ర వింగ్‌ను ప్రారంభించిన షా, బిహార్‌లో రాహుల్ గాంధీ సభలో కాంగ్రెస్ కార్యకర్తలు అరుస్తూ మోదీని దూషించడంపై స్పందించారు. రాహుల్ రాజకీయాలు మరింత దిగజారిపోయాయని, దాన్ని దేశం మొత్తం గమనిస్తోందని షా అన్నారు. రాహుల్ చేసింది 'ఓటర్ అధికార యాత్ర' కాదని, ఓటు బ్యాంకు కాపాడుకునేందుకు చేస్తున్న 'చొరబాటుదారుల రక్షణ యాత్ర' అని ఆయన దుయ్యబట్టారు. ఏ ప్రజాస్వామ్యానికి అయినా ఎన్నికలే



ఆత్మ అని, ఆ వ్యవస్థను కలుషితం చేయడానికి చొరబాటుదారులను అనుమతిస్తే దేశం ఎలా సురక్షితంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. "ప్రపంచం మొత్తం ప్రధాని మోదీని గౌరవిస్తోంది. కానీ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భారత రాజకీయాల్లో దూషణలు, ధిక్కారాలతో ప్రతికూల రాజకీయాలను ప్రారంభించారు. బిహార్‌లో చొరబాటుదారులను రక్షించే ఒక యాత్రను ఆయన చేపట్టారు. మిగతా..2లో

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని
# ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

- మోదీ జపాన్ పర్యటన నేపథ్యంలో అనితా బోస్ అభ్యర్థన
- జపాన్‌లోని రెంకోజీ ఆలయంలో నేతాజీ అస్థికలు ఉన్నాయని విశ్వాసం



ఢిల్లీ : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారతదేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. "గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. మిగతా..2లో

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది.



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో గంట సేపటి నుంచి ఏకధాటిగా భారీ వర్షం కురుస్తోంది. హిమాయత్ నగర్, నారాయణగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ట్యాంక్ బండ్, అంబర్ పేట్, కాచిగూడ, ఓయూ క్యాంపస్, విద్యానగర్,

## మిలాద్-ఉన్-నబీ వేడుకలపై
# సీఎంకు వినతిపత్రం అందజేత

- ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు
- సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని

## చేయూత పింఛన్ల పంపిణీలో
# సాంకేతిక విప్లవం..



రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు

ఈ కొత్త విధానం ద్వారా "సరైన వ్యక్తికి సరైన పింఛన్ సరైన సమయంలో" అందేలా పింఛన్ పంపిణీ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని చేయూత సామాజిక భద్రతా పింఛన్ల పథకంను అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, హెచ్ఐవీ, డయాలసిస్ బాధితులు, మిగతా..2లో

## నేటి నుంచి విశాఖలో ప్రొ కబడ్డీ పోటీలు - క్రీడాభిమానులకు పండగే

ట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కెప్టెన్లు

టోర్నీలో ప్రత్యేక ఆకర్షణగా రక్షణ దళాలు



2025: కబడ్డీ అభిమానులు ఎంతోగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ సందడి విశాఖలో నేటి నుంచి మొదలుకానుంది. ఇప్పటికే 11 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈరోజు రాత్రి 8 గంటలకు పోర్టు స్టేడియంలోని విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్ వద్ద ప్రారంభమయ్యే సీజన్-12 పోటీలకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. విద్యుత్తు దీపాల వెలుగుల్లో, రంగు రంగుల మ్యాట్‌లపై కూతకు వెళ్లి, ఒకవైపు పాయింట్లు కొల్లగొట్టేందుకు క్రీడాకారులు సిద్ధమవుతుండగా, మరోవైపు పోటీలను ఆసక్తిగా తిలకించేందుకు క్రీడాభిమానులు ఉత్సాహం చూపుతున్నారు. కబడ్డీ ఆటకు ఇప్పటికే రంగం సిద్ధమైంది. ఈ టోర్నమెంట్? తొలి మ్యాచ్?లో తమిళ్ తలైవాస్?తో తెలుగు టైటాన్స్ పోటీ పడనుంది. రెండో మ్యాచ్?లో మిగతా..2లో

## ఇరాన్ ప్రయాణంపై కేంద్రం కీలక నిర్ణయం

ఇరాన్ వెళ్లే భారత పౌరులకు కొత్త నిబంధనలు

ఎమిగ్రేషన్ క్లియరెన్స్ తప్పనిసరి చేసిన కేంద్ర ప్రభుత్వం

ఇప్పటివరకు అమల్లో ఉన్న మినహాయింపునకు స్వస్తి

భారత పౌరుల భద్రత, ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యం

ఆగస్టు 26న ఉత్తర్వులు జారీ చేసిన విదేశాంగ శాఖ

2006 నాటి నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం




ఢిల్లీ : ఇరాన్‌కు ప్రయాణించే భారత పౌరులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశానికి వెళ్లే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మిగతా..2లో

## ఏడాదికి రూ.15 లక్షలు కరెంట్ బిల్లు
### రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన పవన్‌కల్యాణ్


వివరాలు 2లో..

- విశాఖలోని రిషికొండ ప్యాలెస్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భవన సముదాయంలో తిరిగి నిర్మాణాలు, సదుపాయాల పరిశీలన

అమరావతి : గత ప్రభుత్వంలో విశాఖలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సందర్శించారు. వైఎస్సార్సీపీ హయాంలో రుషికొండపై నిర్మించిన భవన సముదాయంలోకి వెళ్లి గదులను పరిశీలించారు. ఆయన వెంట మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్, జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు. రుషికొండ ప్యాలెస్ వైభోగాలను వారు పవన్‌కు వివరించారు. భవనాల నిర్మాణానికి, సదుపాయాలకు వెచ్చించిన మొత్తాన్ని తెలుసుకొని పవన్?కల్యాణ్? ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుత భవనాలు నిర్మించక ముందు ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చేది? వీటి నిర్మాణం తర్వాత ప్రభుత్వంపై ఎంత మేర భారం పడుతుంది? అనే వివరాలపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు.

**రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్?కల్యాణ్?**

## మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో
# ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## నేటి నుంచి విశాఖలో ప్రొ కబడ్డీ పోటీలు

# – క్రీడాభిమానులకు పండగే

**బెంగుళూరు బుల్స్?తో పుణెరి పల్టాన్ తలపడనుంది. అయితే, 7 సంవత్సరాల విరామం తర్వాత వైజాగ్?లో ఈ టోర్నీ జరగనుంది.**

**ఆతిథ్య జట్టు సిద్ధం:**

ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్ తొలి మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. 30న యూపీ యోధాస్, సెప్టెంబరు 4న జైపుర్ పింక్ పాంథర్స్, 7న బెంగాల్ వారియర్జ్, 10న యు ముంబ జట్లతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమైంది. తొలిదశ పోటీలు సెప్టెంబరు 11 వరకు విశాఖలో జరుగుతాయి. ఆ తర్వాత జైపుర్?లో (సెప్టెంబరు 12 నుంచి 28), చెన్నై (29 నుంచి అక్టోబరు 10 వరకు), అలాగే దిల్లీలో (అక్టోబరు 11 నుంచి 23 వరకు ) వరకు మ్యాచ్?లు జరుగుతాయి. ప్రత్యేక ఆకర్షణగా: రక్షణ దళాలకు చెందిన పలువురు క్రీడాకారులు ఈ టోర్నమెంట్?లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. దేవాంక్(ఆర్మీ) బెంగాల్ వారియర్స్? జట్టుకు, నవీన్ (ఎయిర్‌ఫోర్స్) హరియాణా స్టీలర్స్ జట్టుకు, భరత్(నేవీ) తెలుగు టైటాన్స్ జట్లకు ఆడుతున్నారు. అన్ని విభాగాల్లో బలంగా : తెలుగు టైటాన్స్ జట్టు అన్ని విభాగాల్లో బలంగా ఉందని తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్?మాలిక్ పేర్కొన్నాడు. డిఫెండర్లు అజిత్ పాండురంగ పవార్, అంకిత్, అవి దుహాన్, బంటు, శుభమ్ షిండే, అమన్ రాహుల్ దగార్ ప్రత్యర్థులను కట్టడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. జట్టులో శంకర్ భీమరాజ్, భరత్, గణేష్ అద్భుత ప్రదర్శనతో ఆల్‌రౌండర్లు తమ సత్తా చాటనున్నారు. రైడర్లు చేతన్ సాహు, నితిన్, రోహిత్, ప్రఫుల్, జైభగవాన్, ఆశీష్ పాయింట్లు తెచ్చి జట్టుకు బలంగా తోడ్పాటు అందించనున్నారు. ప్రతి మ్యాచ్‌లో విజయమే లక్ష్యంగా పోటీ పడి, ట్రోఫీ సాధించేందుకు ఐక్యంగా కృషి చేస్తామని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాం: టోర్నీలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చేందుకు మా జట్టు సిద్ధంగా ఉందని తమిళ్ తలైవాస్ కెప్టెన్ పవన్ షెహ్రావత్ అన్నారు. ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్‌తో తొలిపోరుకు ఎంతో ఆసక్తిగా ఉన్నామని తెలిపారు. మా జట్టు అన్ని విభాగాల్లో బలంగా ఉందని వెల్లడించారు. విజేతగా నిలవడమే లక్ష్యంగా అన్ని మ్యాచ్‌ల్లోనూ గట్టి పోటీ ఇస్తామని చెప్పారు.

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని

# ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారింది" అని ఆమె భావోద్వేగంగా అన్నారు. "ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు" అని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వర్షం..

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో వర్షం పడుతోంది. భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. లకిడీకాపూల్, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట్ సెక్రటేరియట్, ట్యాంక్ బండ్, తెలుగు తల్లి ఫ్లైఓవర్, ఐమాక్స్, ఎన్టీఆర్ గార్డెన్స్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కిలోమీటర్ ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. కాగా, భారీ వర్షాల నేపథ్యంలో నగర వాసులకు వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. అవసరం ఉంటేనే తప్ప బయటకు రావద్దని స్పష్టం చేసింది.

**సెప్టెంబర్ 2 వరకు తెలంగాణలో వర్షాలు**

రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 2వ తేదీ వరకు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపు(శనివారం) ఆదిలాబాద్, కొత్తగూడెం, హన్మకొండ, జగిత్యాల, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది.

## మిలాద్-ఉన్-నబీ వేడుకలపై

# సీఎంకు వినతిపత్రం అందజేత

తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## ఇరాన్ ప్రయాణంపై కేంద్రం కీలక నిర్ణయం

'ఎమిగ్రేషన్ క్లియరెన్స్' (వలస అనుమతి) తీసుకోవాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఇరాన్ ప్రయాణానికి ఈ క్లియరెన్స్ నుంచి మినహాయింపు ఉండేది. అయితే, ఆ మినహాయింపును రద్దు చేస్తూ భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. భారత పౌరుల భద్రత, వారి ప్రయోజనాలను కాపాడే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. ఎమిగ్రేషన్ చట్టం, 1983లోని సెక్షన్ 41(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అధికారాలను ఉపయోగించి ఈ కొత్త నిబంధనను అమల్లోకి తెచ్చినట్లు వివరించింది. ఈ తాజా ఉత్తర్వులతో, 2006 డిసెంబర్ 28న జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఇరాన్ ప్రయాణానికి కల్పించిన మినహాయింపు పూర్తిగా రద్దయింది. ఫలితంగా, ఉద్యోగం, పర్యటన, లేదా మరే ఇతర కారణంతో ఇరాన్‌కు వెళ్లాలనుకునే భారత పౌరులు ఇకపై తప్పనిసరిగా ఎమిగ్రేషన్ క్లియరెన్స్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

## చేయూత పింఛన్ల పంపిణీలో సాంకేతిక విప్లవం..



గీత కార్మికులు, బీడీ కార్మికులకు ఆర్థిక భరోసా లభిస్తోంది. ప్రస్తుతం మొత్తం పదకొండు రకాల పింఛన్లు చేయూత పథకం కింద ప్రభుత్వం అందజేస్తోంది. ఇప్పటి వరకు పింఛన్ దారుల ధృవీకరణ కోసం 2 జీ ఆధారిత ఫింగర్ ప్రింట్ పరికరాలను వినియోగించేవారు. ఇప్పుడు వాటి స్థానంలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ కొత్త విధానం ద్వారా "సరైన వ్యక్తికి సరైన పింఛన్ సరైన సమయంలో" అందేలా పింఛన్ పంపిణీ మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా మారనుంది. ఈ కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.15.50 కోట్ల బడ్జెట్‌తో 5 ఆధారిత 1 ఫింగర్ ప్రింట్ పరికరాలు, కొత్త మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 6,300 బ్రాంచ్ పోస్టుమాస్టర్లకు స్మార్ట్ మొబైల్ ఫోన్లు, పరికరాలు పంపిణీ చేయనున్నారు. స్మార్ట్ మొబైల్ ఫోన్లు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని పస్రా కేంద్రంలో ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ తో కలిసి ప్రారంభించారు. కొద్ది రోజుల్లోనే రాష్ట్ర వ్యాప్తంగా 6300 మంది పోస్టుమాస్టర్లకు పరికరాలను అందజేయనున్నారు. ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసింది. కొత్త సాంకేతిక పరిష్కారం వల్ల పింఛన్ దారుల ధృవీకరణ సమయం మూడు సెకన్లకు తగ్గి, పింఛన్లు వేగంగా పంపిణీ అవుతాయి. దీంతో లబ్ధిదారులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా వెంటనే తమ పింఛన్లు అందుకుంటారు. ముఖ్యంగా వ్యవసాయ కూలీలు, వృద్ధులు, వేలిముద్రలు చెరిగిన వారు వంటి వారికి ముఖ గుర్తింపు యాప్ ఎంతో మేలు చేస్తోంది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ఈ పథకం డిజిటల్ రూపాంతరం పొందడం ద్వారా పింఛన్ పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, వేగం పెరిగి పింఛన్ దారులకు సత్వర సేవలు అందుతాయని మంత్రి సీతక్క ప్రకటించారు. పించన్దారుల సమస్యల దృష్టిలో పెట్టుకొని ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి సీతక్క తెలిపారు.

# మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!

మొదటి పేజి తరువాయి

9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

### ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.





### ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఆహారం, పానీయాల రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఆహార శుద్ధి సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

### ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు. పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు జరిగాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.

# ఏడాదికి రూ.15 లక్షలు కరెంట్ బిల్లు - రుషికొండలో నిర్మాణాలు పరిశీలించిన పవన్‌కల్యాణ్

మొదటి పేజి తరువాయి



ప్యాలెస్ నిర్మాణం ముందు ప్రభుత్వానికి నెలకు సుమారు రూ.50 నుంచి రూ.60 లక్షల మేర ఆదాయం వచ్చేదని అధికారులు, మంత్రులు పవన్‌కు వివరించారు. ఇప్పుడు ఎలాంటి ఆదాయం రాకపోగా, భవనాల నిర్వహణకే అదనంగా వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. అలానే ప్రస్తుతం కేవలం కరెంట్ బిల్లు సంవత్సరానికి రూ.15 లక్షలు అవుతుందని, ఇంకా ఇప్పటికే జరగాల్సిన డ్యామేజ్ జరిగిందని అధికారులు వివరించారు. ఈ భవనాన్ని టూరిజానికి ఎలా ఉపయోగించాలన్నది, చేయాలన్నది ఆలోచిస్తున్నామని, మేజర్?గా ఈ నిర్మాణాన్ని ఎలా వాడాలో ఆలోచిస్తున్నామని అధికారులు పవన్ కల్యాణ్?కు తెలిపారు. జగన్ నివాసం ఉండేందుకే : అనంతరం మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ మొత్తం 7 బ్లాక్‌లకు 4 మాత్రమే పూర్తి చేశారని, వాటికోసం రూ.454 కోట్లు ఖర్చుపెట్టారని అన్నారు. గతంలో మమ్మల్ని రానివ్వకుండా ఎన్నో అడ్డంకులు సృష్టించారని మండిపడ్డారు. హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ఏడాదికి రూ.7 కోట్ల ఆదాయం వచ్చేది ఇప్పుడు కేవలం కరెంటు బిల్లుకే రూ.15లక్షలు అవుతోందని అన్నారు. లోపల పెచ్చులు ఊడిపోతున్నాయని, ఇంకా కొన్నిచోట్ల లీకేజ్ అవుతోందని అన్నారు. ఇక్కడ జగన్ నివాసం ఉండేందుకు ఈ భవనాలను కట్టారని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాలని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ ప్యాలెస్? కట్టడానికి చాలా ఎక్కువ ఖర్చు అయింది. అలానే ఆ ఖర్చుని ఎలా రాబట్టాలో ఆలోచిస్తున్నాం. దీనిపై అందరూ కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుంటాం. అంటే దీనిని డెస్టినేషన్? వెడ్డింగ్?కి ఇవ్వాలా లేక వేరే ఏమైనా చేయాలా అని ఆలోచిస్తున్నాం. ఇందుకోసం దీనికి టెండర్లను పిలిచే ఆలోచనలో ఉన్నాం. అలానే ఈ భవనంపై సీఎం చంద్రబాబుకి మా నిర్ణయాలను తెలియజేస్తాం. పలుసార్లు సీఎం చంద్రబాబు కూడా చెప్పారు. ఏమైనా కొత్త ప్రపోజల్స్?తో రమ్మని, అందువల్ల దీనిపై మేము సీఎంతో చర్చిస్తాం. ఇంకా ఇక్కడ చాలా డ్యామేజ్ జరిగింది. దీన్ని ఎలా సరిచేయాలనేదీ చూస్తున్నాం

# మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు- రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాల్సిందే

మొదటి పేజి తరువాయి


అందులో కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిని అత్యంత జిగుప్సాకరమైన భాషలో దూషించారు. అలాంటి మాటలు మాట్లాడితే అధికారం వస్తుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారా? ఇలాంటి ప్రయత్నాలను నేను ఖండిస్తున్నాను. రాహుల్ గాంధీ- మీకు కొంచమైనా సిగ్గుమిగిలి ఉంటే మోదీకి, ఆయన తల్లికి, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నేను డిమాండ్ చేస్తున్నాను."

**- అమిత్‌షా, కేంద్ర హోంమంత్రి**

**మరణించిన వ్యక్తిపై దూషణలా!**

మోదీ తల్లి పేద కుటుంబంలో జీవితాన్ని గడిపారని, తన పిల్లలను విలువలతో పెంచారని అమిత్?షా అన్నారు. తన కుమారుడు నమ్మకమైన నాయకుడిగా ఎదగడానికి ఆమె దోహదపడ్డారని తెలిపారు. అలాంటి తల్లిపై దుర్భాషలాడడం భారత ప్రజలు ఎప్పటికీ సహించరని అమిత్?షా అన్నారు. రాజకీయ జీవితంలో ఇంతకన్నా పెద్ద పతనం మరొకటి ఉండదని ఆయన వ్యాఖ్యానించారు.

**భారతీయులను అవమానించడమే!**



మరో పక్క కాంగ్రెస్? ర్యాలీలో ప్రధాని మోదీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను బిహార్? సీఎం నితీశ్ కుమార్?తో సహా పలువురు నాయకులు ఖండించారు. మోదీపై, ఆయన తల్లిపై అసభ్యకరమైన భాషను ఉపయోగించడాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని నితీశ్? కుమార్? శుక్రవారం ఎక్స్?లో పోస్ట్? చేశారు. ఉత్తర్?ప్రదేశ్? సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా? మోదీపై కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీని, ఆయన తల్లిని దూషించడం అంటే 140 కోట్ల మంది భారతీయులను అవమానించడమేనని ఆయన అన్నారు. మరో వైపు కాంగ్రెస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ, అధికార పార్టీ సభ్యులు పట్నా కాంగ్రెస్ పార్టీ? కార్యాలయాన్ని ముట్టడించారు. దీంతో పట్నాలో బీజేపీ, కాంగ్రెస్? కార్యకర్తల మధ్య ఘర్షణ చెలరేగింది. ఇదిలా ఉండగా, దుర్భాషలాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని శుక్రవారం దర్భాంగా పోలీసులు అరెస్ట్? చేశారు.

**రాహుల్ స్పందన ఇదే!**

బీజేపీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్? అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. "సత్యం, అహింస గెలుస్తాయి. అసత్యం, హింస వాటి ముందు నిలబడలేవు. మేం సత్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షిస్తూనే ఉంటాం. సత్యమేవ జయతే" అని 'ఎక్స్?' వేదికగా స్పందించారు.

# సుంకాలపై 'సమష్టి' పోరు





అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. మన దేశంపై ఉన్న అదనపు సుంకాల భారాన్ని 50 శాతానికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న 25 శాతం సుంకాలకూ బుధ వారం నుంచి మరో 25 శాతం చేరింది. క్షణానికో రకంగా, రోజుకో విధంగా ప్రవర్తిస్తూ ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటంలో సిద్ధహస్తుడైన ట్రంప్ చివరికి ఏం చేస్తారోనన్న ఉత్కంఠ అందరిలో ఉండేది. మూర?త్వం విచక్షణను ఎరుగదు. తన ఆదేశాలను ధిక్క రిస్తూ రష్యా నుంచి ముడిచమురు కొనుగోలు చేయటం వల్లే ఈ చర్య తీసుకున్నట్టు అమెరికా చెప్పుకొంటోంది. మనల్ని మించి ముడిచమురు కొంటున్న చైనాకు ఆ తర్కం ఎందుకు వర్తించదో ఇంతవరకూ అది సంజాయిషీ ఇవ్వలేకపోయింది. అసలు రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపే శక్తి అమెరికాకు తప్ప మరెవరికీ లేదు. ఎందుకంటే తెరవెనకుండి యూరప్ దేశాల ద్వారా ఉక్రెయిన్‌ను రష్యాపై ఉసిగొల్పిందీ, ఆ యుద్ధానికి అంకు రార్పణ చేసిందీ తానే. రష్యాపై మరిన్ని ఆంక్షలు విధించటం ద్వారా... లేక ఇక వెనక్కు తగ్గాలని ఉక్రెయిన్‌ను కోరటం ద్వారా శాంతికి దోహదపడాల్సింది కూడా తానే. కానీ ఆ పని చేయకపోగా ఆ యుద్ధం కొనసాగటానికి మనమే బాధ్యులమంటూ దబాయిస్తోంది. దాన్ని 'మోదీ యుద్ధం'గా అభివర్ణిస్తూ వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవరో నోరు పారేసుకున్నారు. మనం చమురు కొనటం వల్లే రష్యా యుద్ధం కొనసాగుతోందని తప్పుడు భాష్యానికి దిగారు. ఏ రకంగా చూసినా ప్రపంచంలో సకల అవలక్షణాలకూ బాధ్యత వహించక తప్పని అమెరికాయే రష్యా%-% ఉక్రెయిన్ యుద్ధానికి కూడా కర్త, కర్మ, క్రియ. ఏకకాలంలో భిన్న సూచనల్ని పంపి అవతలి పక్షాన్ని గందరగోళపరచటం అమెరికాకు అలవాటైన విద్య. ఈ దబాయింపులకు ముందురోజే ఆర్థిక మంత్రి స్కాట్ బిసెంట్ 'చివరకు రెండు దేశాలూ ఒక్కటవుతాయి' అని మాట్లాడారు. అందరికన్నా ముందు ఏప్రిల్‌లోనే వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు మొదలెట్టిన భారత్... మే 1 లేదా జూన్ 1 కల్లా దానిపై సంతకాలు చేయాల్సిందని ఆయన చెబుతున్నారు. చర్చించు కుని ఒప్పందంపై సంతకాలు చేస్తారు తప్ప, తమకు నచ్చినట్టు రాసుకుని, ఒప్పందం పూర్తయినట్టేనని చెబితే అంగీకరించేదెవరు? ఇలాంటివి మాఫియా సామ్రాజ్యాల్లో చెల్లుబాటవుతాయి. నాగరిక ప్రపంచంలో సాధ్యపడదు. భారత్%-%అమెరికా సంబంధాలు ఆదినుంచీ సంక్లిష్టమైనవే. ఇందుకు అమెరికా తనను తానే నిందించుకోవాలి. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో పాకిస్తాన్‌కు సాయపడుతూ, మనల్ని చీకాకు పరిచేందుకు నిరంతరం ప్రయత్నించేది. ఆ దశ దాటి ఇరు దేశాల మధ్యా స్నేహం చిగురించి, దృఢమైన బంధంగా మారి దశాబ్దాలు దాటుతోంది. కానీ పాకిస్తాన్‌ను దువ్వటం ఆపలేదు. ఉగ్రవాద ఘటనలు జరిగినప్పుడల్లా మన దేశం డిమాండ్ చేస్తే తాత్కాలికంగా ఆర్థిక సాయం ఆపటం లేదా ఆయుధ సామగ్రి ఎగుమతి నిలిపినట్టు కనబడటం, ఆ తర్వాత పునరుద్ధరించటం అమెరికా దురలవాటు. మొన్నటికి మొన్న పెహల్గాంలో ఉగ్రవాదుల దుశ్చర్యపై ఒక్క మాట మాట్లాడటానికి నోరు పెగలని ట్రంప్, భారత్%-%పాక్ ఘర్షణల్ని ఆపానని స్వోత్కర్షకు పోవటం ఇప్పటికీ ఆపలేదు. సరిగదా పాక్ ఆర్మీ చీఫ్‌కు ఘన ంగా మర్యాదలు చేశారు. కెనడాలో జరిగిన జీ%-%7 శిఖరాగ్ర సదస్సు నుంచి రావాలన్న ఆహ్వానాన్ని మోదీ తిరస్కరించటం, తమ డెయిరీ ఉత్పత్తులనూ, జన్యుమార్పిడి ఆహార ఉత్పత్తులనూ అనుమతించాలన్న ఒత్తిడికి అంగీకరించకపోవటం ట్రంప్ కడుపుమంటకు కారణం. కానీ ముడిచమురు సాకు చెబుతున్నారు. భారత్‌లో 46 శాతం మంది సాగు రంగంపై ఆధారపడతారు. అమెరికాలో ఇది ఒక్క శాతమే. ఆ ఒక్కశాతం కోసం దేశ జనాభాలో సగంమంది ఆధారపడే రంగాన్ని ధ్వంసం చేయాలట! ఏమైతేనేం తాజా సుంకాల భారం మన దేశంనుంచి పోయే 66 శాతం ఎగుమతులపై తీవ్ర ప్రభావమే చూపగలదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇందువల్ల ఈ ఏడాది, వచ్చే ఏడాది మన వృద్ధిపై 0.8 శాతం కోత పడవచ్చంటున్నారు. రత్నాభరణాలు, దుస్తులు, వాహనాల విడిభాగాలు, స్టీల్, రొయ్యలు, తోలు ఉత్పత్తులు వగైరాలపై ప్రతికూల ప్రభావం ఉంటుందనీ, ఈ రంగాల్లో అనిశ్చితి ఏర్పడుతుందనీ అంచనా. లక్షలాదిమంది కార్మికుల ఉద్యోగాలకు ముప్పు కలగవచ్చు కూడా. ఈ ఎగుమతుల్ని వేరే దేశాలకు మళ్లించగలిగితే నష్టాన్ని తగ్గించుకోగలం. అదృష్టవశాత్తూ మనది ఎగుమతుల ఆధారిత ఆర్థిక వ్యవస్థ కాదు. అందుకే దేశ ప్రజానీకమంతా ఒక్కటై పట్టుదలగా ఇక్కడి ఉత్పత్తుల్ని ప్రోత్సహిస్తే ఈ గండాన్ని గట్టెక్కడం కష్టం కాదు.

## వర్షాలు-వరదల వల్ల నష్టపోయిన రైతులను-ప్రజలను ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** గత వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగాను మరీ ముఖ్యంగా మెదక్ - కామారెడ్డి జిల్లాలో వర్షాలు వరద ముంపు వల్ల నష్టపోయిన ప్రజలను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. వరదల వల్ల ముఖ్యంగా చనిపోయిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారం, నీట మునిగిపోయి నష్టపోయిన పంటలకు ప్రతి ఎకరాకి రూ.25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని కోరారు. మెదక్-కామారెడ్డి రెండు జిల్లాల్లో భారీ ఎత్తున పంట నష్టం జరిగిన విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్ గా తీసుకొని ప్రతి ప్రతి ఎకరాకు కూడా నష్టపరిహారం అందించే విధంగా రిపోర్టులు తయారుచేసి అటు ప్రభుత్వానికి, అదే విధంగా పార్టీకి అందజేయవలసిందిగా పార్టీ నాయకులను కార్యకర్తలను శశిధర్ రెడ్డి కోరారు.

## ఇండ్లకు పట్టాలు ఇవ్వాలి

గత ప్రభుత్వంలో డీడీ లు కట్టిన వారందరికి వెంటనే న్యాయం చేయాలి

ఎంసీపీ పార్టీ జిల్లా సహాయకార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్




**అక్షర విజేత బెల్లంపల్లి :** ఎంసీపిఐయూ పార్టీ ఆఫీసులో పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లిలో 1987లో మున్సిపాలిటీ ఆవిర్భవిస్తే 38 సంవత్సరాలు కావస్తున్నా కూడా ప్రభుత్వాలు మారినా పాలకులు మారినా బెల్లంపల్లి పరిస్థితి మాత్రం మారడం లేదు లక్షలాది రూపాయలు వెచ్చించి ఇల్లు కట్టుకున్న కూడా ఇండ్లకు విలువ లేకుండా పోయింది బ్యాంకులకు వెళ్లి లోన్ తీసుకుందామంటే నయా పైసా కూడా ఇవ్వమని తెగేసి చెప్పే పరిస్థితి ఏర్పడింది బెల్లంపల్లి పట్టణంలో గత BRS పార్టీ ప్రభుత్వం హయాంలో చాలా మంది బ్యాంకు లలో డీడి ల పేరుతో కొన్ని లక్షల రూపాయలు కట్టి ఎదురుచూస్తున్న పరిస్థితి కావున బెల్లంపల్లిలో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలంటే జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్, బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇప్పించి, బెల్లంపల్లి లోనీ ఉన్న ఇండ్లకు యాజమాన్యపు హక్కు కల్పించాలని ఎంసీపీ పార్టీ డిమాండ్ చేస్తుంది లేనియెడల పార్టీలకతీతంగా బెల్లంపల్లి పట్టణ ప్రజలను కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం

## ముల్కనూర్ మోడల్ స్కూల్ లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్



**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో 6వ తరగతి,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలి ఉన్న ఖాళీ సీట్ల ను భర్తీ చేయనున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ ఒక ప్రకటన లో తెలిపారు.ఆరవ తరగతిలో 46 ఖాళీలు ,ఇంటర్మీడియట్లో సీ.ఈ.సీ లో 10 ,ఎం.ఈ.సి. 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు పాఠశాల పని వేళల్లో ఆధార్,స్టడీ కండక్ట్, క్యాస్ట్ ,తదితర సర్టిఫికెట్లను తీసుకొని పాఠశాలలో సంప్రదించవలసినదిగా తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## దండాలయ్యా... ఉండ్రాలయ్యా

శ్రీనల్లపోచమ్మ కాలనీ మండపంలో గణనాథుడు

ఘనంగా పూజలు



**అక్షరవిజేత, పాపన్నపేట** వక్ర తుండుడిగా.. లంబోధరుడిగా.. పిలిచే మహానాయకుడు శ్రీనల్లపోచమ్మ కాలనీ వినాయక మండపంలో ఘనంగా ఆసీనుడయ్యాడు. బొజ్జ గణపయ్యగా.. ఏకదంతుడిగా వివిధ రూపాల్లో భక్త కోటికి దీవెనలిస్తూ పూజలందు కుంటున్నారు. మెదక్ పట్టణంలోని శ్రీనల్లపోచమ్మ కాలనీలో శుక్రవారం విగ్నేశ్వరునికి అర్చకులు రవికుమార్ విశేష పూజలు నిర్వహించారు. కాలనీ వాసులు, భక్తులు పెద్దఎత్తున గణేష్ మహారాజు ను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మండపంలో గణపయ్య పాటలు మార్మోగుతున్నాయి.

# రైతులకు సరిపడా యూరియా అందించలేని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం





ఎన్నికల్లో గెలిచాక ప్రజలను గాలికి వదిలేసిన ముఖ్యమంత్రి

రైతులు యూరియా కోసం లైన్ లో నిలబడి స్పృహ తప్పిపోయి పడిపోయే పరిస్థితి

బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** రైతులకు యూరియా అందించాలని దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రభుత్వం పై మండిపడ్డారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే ఆనంద్ దారూర్ మండల కేంద్రంలోని పి ఎ సి ఎస్ కార్యాలయం దగ్గర బారులు తీరిన రైతులను పరామర్శించారు. లైన్లో వేచి ఉన్న రైతులు ముఖ్యంగా మహిళలతో మాట్లాడి యూరియా కోసం వారు పడుతున్న అవస్థలు కనుక్కున్నారు. రాష్ట్రంలో, వికారాబాద్ జిల్లా లోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని ఆవేదనను వ్యక్తం చేశారు. మహిళలు వృద్ధులు తిండి తిప్పలు లేక లైన్లో వేచి ఉండి స్పృహ తప్పి పడిపోయే పరిస్థితి ఈ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని అన్నారు. ఆనాటి రోజులు తెస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాటలకు సంబర పడ్డ ప్రజలు ఇలాంటి దౌర్భాగ్య రోజులు తీసుకొస్తాడని ఊహించలేరనీ, ఎన్నికల్లో గెలిచాక ప్రజలను ముఖ్యమంత్రి, స్పీకర్ గాలికి వదిలేసారని అన్నారు. యూరియా కోసం రైతులు ఎన్ని విన్నపాలు చేసిన, బి ఆర్ ఎస్ పార్టీ ఎన్ని ధర్నాలు రాస్తారోకలు నిర్వహించిన ముఖ్యమంత్రి కనీసం రైతుల పక్షాన ఆలోచించే ప్రయత్నం విడ్డూరమని అన్నారు.గెలిచాక వృద్ధులకు 4000 పెన్షన్ ఇస్తామని గొప్పలు చెప్పిన సీఎం కెసిఆర్ ఇచ్చిన పెన్షన్ ని కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పుడున్న దుర్మార్గ పరిస్థితులను చూడలేక గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనను తలుచుకొని, మార్పు కోసం మీకు ఓటు వేసిన పాపానికి ప్రజలు బాధపడుతున్నారు. 50 కిలోమీటర్ల పరిధిలో తిరగడానికి ముఖ్యమంత్రి, మంత్రులు పోటీపడి మరీ హెలికాప్టర్లను పోటీపడి వర్షాలు పడిన ప్రదేశానికి వెళ్లారని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలన చేసే దీనస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని, వారికి అవసరమైన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ధారూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు, మాజీ వైస్ ఎంపీపీ విజయ్ కుమార్, యూత్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు యాత్ర గౌడ్,భీమ్ సేన్ చారి, రైతు విభాగం అధ్యక్షుడు లక్ష్మయ్య, నర్సింలు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు






కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల సందర్శన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ - హంగర్గ, సాలూర %-% ఖాజాపూర్ గ్రామాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు, ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్, ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని, ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కుబడిపోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని, ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటి ఉద్ధృతి తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు. దీనివల్ల ముంపు గ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి, శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుండి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, 7వ బెటాలియన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని, వరద తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు. భారీ వర్షాలతో వరద ఉద్ధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.

## అనుమతి లేని కళాశాలలు, హాస్టలపై తక్షణమే చర్యలు తీసుకోవలి

బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మడుపు శివసాయి.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అనుమతి లేని కళాశాలలు, హాస్టల్ యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా డిఐఈఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. అబిడ్స్ లోని రంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ కార్యాలయంలో డిఐఈఓ ఎంక్యానాయక్ ని శుక్రవారం కలిసి అనుమతి లేని కళాశాలలు, ఒకే భవనంలో బాల బాలికలు హాస్టల్ నడుపుతున్న కళాశాల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మడుపు శివసాయి రంగారెడ్డి జిల్లా డిఐఈఓకి వినతిపత్రం ఇచ్చారు.

## భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శులు బాచుపల్లి గణేశ్ మండపం సందర్శన



**అక్షర విజేత, దుండిగల్ :-** అఖిల భారత ధర్మ జాగరణ సంయోజక్, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆలె శ్యామ్ కుమార్ హరితవనం కాలనీ గణేశ్ మండప భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యదర్శులు శ్యామ్, మహిపాల్ రెడ్డి గురువారం బాచుపల్లి లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో గణేశ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహాగణపతి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి కార్యదర్శులు మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలు శాంతి, సామరస్య వాతావరణంలో జరగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తి, భరోసా, భద్రతతో పాల్గొనాలని పిలుపునిచ్చారు.స్థానిక యువత భారీగా పాల్గొని గణపయ్య నామస్మరణతో మండపాన్ని నిండగలిగారు. బాచుపల్లి ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు సమితి అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్,డాక్టర్ ఎంఎస్ రాజు, కొండమ నాయుడు, అనురాధ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి రూపంలో కోటగుళ్ల గణపేశ్వరుడు



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వినాయక చతుర్థి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గణపేశ్వరుడిని గణపతి రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక చతుర్థి నవరాత్రుల్లో స్వామివారిని గణపతి రూపంలో అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకుఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2 వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పీ.హెచ్.సీ, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వరద ముంపు నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ పెగడాపల్లి గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# పంది వాగు పై బ్రిడ్జిని నిర్మించండి



చొప్పదండి లో శిథిలమైన తారు రోడ్ల ను పునర్ నిర్మించాలి

సాగునీటి సమస్యలు తీర్చాలి.

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

**అక్షర విజేత,చొప్పదండి :** చొప్పదండి మండలంలోని స్థానిక సమస్యలపై భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు చొప్పదండి మండల తహసిల్దార్ నవీన్ కుమార్ కి వినతిపత్రం సమర్పించారు. చొప్పదండి మండలంలోని ఏకైక వాగు పంది వాగు కొద్దిపాటి వర్షానికి ఉప్పొంగుతూ ఆర్నకొండ మీదుగా మండలంలోని వివిధ గ్రామాలైన రాగంపేట రేవెల్లి, పెద్ద కుర్మపల్లి దేశాయిపేట తదితర గ్రామాలకు రవాణా సౌకర్యం నిలిచిపోవడంతో పాటు ప్రయాణీకులు ప్రమాదానికి గురై మృత్యువాత పడే అవకాశం ఉందని తక్షణం పంది వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని అర్నకొండ నుండి మల్యాల వెళ్లే రోడ్డు, రుక్మాపూర్ నుంచి కాట్నపల్లి, పునర్ నిర్మించాలని భూపాలపట్నం-వెదురుగట్ట , చొప్పదండి - మంగళపల్లి , రుక్మాపూర్ నుంచి చాకుంట వయా ఫకీర్ పేట , చాకుంటా నుంచి వెదురుఘట్ట, సమ్మక్క పల్లి నుండి ఆర్నకొండ రోడ్డు నిర్మించాలని కోరారు. అదేవిధంగా వరద కాలువ నుంచి చొప్పదండి మండలంలోని మెట్ట ప్రాంతాలైన గుమ్లాపూర్, కాట్నపల్లి, సాంబయ్య పల్లి చిట్యాలపల్లి మంగళపల్లి తదితర గ్రామాలకు కాలువల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని , రేవెల్లి రాగంపేట మినీ ట్యాంక్ బండ్ రిపేరు చేయడమే కాకుండా, ఎల్లంపల్లి నీటితో రెవెల్లి రాగంపేట కుంటలు చెరువు లకు షష్ట నీటి సౌకర్యం కల్పించాలని వివిధ గ్రామాలలోని కాలువలను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అర్నకొండ, చొప్పదండి గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయాలని లబ్ధిదారులు వర్షాలకు గుడు లేక నానా కష్టాలు పడుతున్నారని డబల్ బెడ్ రూములు పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పూర్తిగా అడగంటి వర్షాలకు డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నివారణ చర్యలు చేపట్టేలా పంచాయతీ అధికారులను ఆదేశించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగరం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి, తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మద్ది పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ డిజిటల్ లిటరసీ పై అవగాహన





**అక్షర విజేత, గణపురం:** అటల్ టింకరింగ్ ల్యాబ్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితము, భౌతిక రసాయన శాస్త్రంలో కృత్రిమ మేధా డిజిటల్ లిటరసీ ప్రవేశ పెట్టడం కోసం జిల్లా స్థాయిలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆదర్శ మోడల్ పాఠశాల గణపురంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే.లక్ష్మణ్ ప్రారంభించడం జరిగింది. దీనిద్వారా విద్యార్థుల్లో కృతమ మేధ మరియు సాంకేతిక నైపుణ్యం డిజిటల్ లిటరసీ పై అవగాహన కల్పించిన శాస్త్ర సాంకేతిక వైపు తీసుకెళ్లి విద్యార్థుల్లో అభ్యసన నైపుణ్యాలు అభివృద్ధి చేయడం ప్రధాన ఉద్దేశంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ శిక్షణ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఈ.తిరుపతి జిల్లా రిసోర్స్ పర్సన్స్ సూర్యనారాయణ,ఈ.ప్రవీణ్ కే.అశోక్ జి.తిరుపతి ప్రతి పాఠశాల నుండి గణిత, భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**అక్షర విజేత,గణపురం:** జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఐడిఓసి మీటింగ్ హాల్ లోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్రసత్యనారాయణరావు పాల్గొని క్రీడలు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా,శారీరక దృఢత్వానికి దోహదపడతాయ తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సిహెచ్ రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించి, జాతీయ క్రీడా దినోత్సవ ప్రతిజ్ఞ చేపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన హాకీ ఆటగాడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని దేశ వ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యతో పాటు క్రీడలకు సైతం ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేస్తుందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని అన్నారు.యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించారు. జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం నిర్మాణానికి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు.మండల కేంద్రాలలో కూడా క్రీడా మైదానాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు తద్వారా మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఎమ్మెల్యేఆకాంక్షించారు.అనంతరం క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులకు, క్రీడాభిమానులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.

# ఇందిరా మార్కెట్లో ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా మార్కెట్లో విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. మాజీ వార్డ్ కౌన్సిలర్ లావణ్య శరత్ ముదిరాజ్ మాట్లాడుతూ, కమల్ కిషోర్ బాంగ్ ఇంటి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పనులతో ఇందిరా మార్కెట్ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# ఓల్డ్ కాలనీలో నిర్మించిన గేటును తొలగించిన మున్సిపల్ సిబ్బంది





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ కాలనీలో ఎస్పీఎం యాజమాన్యం నిర్మించిన గేటును శుక్రవారం మున్సిపల్ అధికారులు తొలగించారు. హనుమాన్ టెంపుల్ సమీపంలోని రోడ్డుపై గేటు నిర్మాణం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు ఈ చర్య తీసుకున్నారు. ఈ రోడ్డు ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ సిబ్బంది గోడను కూల్చివేశారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో భారీగా చేరికలు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సి బాబు కాలనీకి చెందిన దాదాపు వంద మంది యువకులు, యువనాయకులు శెట్టి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, బహిరంగ వెంకటేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో ఆర్ఎస్పీ వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజ



**అక్షర విజేత సూర్యపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని 46వ వార్డు విద్యానగర్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టిఆర్ఎస్ నాయకులు ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకుడి ఆశీర్వాదాలు పొందాలన్నారు. కార్యక్రమంలో మం. సుధాకర్, పబ్బ ప్రకాష్, శ్రీరంగం కళ్యాణ్ మదూరి ఉపేందర్, సిహెచ్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# తడ్ పాకల్ పాఠశాలలో క్రీడా దినోత్సవం



**అక్షర విజేత, ఏర్గట్ల :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా తడపాకల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విశేషంగా క్రీడాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ఆనంద్ ను సన్మానించారు. విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో, క్రమశిక్షణను అలవర్చడంలో, అలాగే పాఠశాల క్రీడా రంగంలో విశేష ఫలితాలు సాధించడంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, నవీన్, గంగాధర్ భూపతి, స్వప్న, విజయ పాల్గొన్నారు.

# వర్షంవల్ల నష్టపోయిన పంటల పరిశీలన



**అక్షర విజేత, ఏర్గట్ల :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఎగువ ప్రాంతంలో నుండి పెద్దవాగులో ప్రవహించిన వరదనీరు తాకిడికి పెద్దవాగు, గోదావరి శివారులోని తొర్తి, బట్ట పూర్, తడపాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ గ్రామాల్లో రైతులకు చెందిన 660 ఎకరాల్లో సోయభిన్, వరి, పసుపు, మొక్కజొన్న పంటలు నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనావేసినట్లు మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్ తెలిపారు. అయన వెంట ఏ ఈ వో సాయి సచిన్, రైతులు, తదితరులు, ఉన్నారు.

# గోదావరినది వరదనీటిని పరిశీలించిన సబ్ కలెక్టర్



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఎగువ ప్రాంతం నుండి పెద్ద వాగు గుండా ప్రవహిస్తున్న వరద నీళ్లు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో తడ్ పాకల్ గ్రామం వద్ద గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటి ప్రవహంను జిల్లా సబ్ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవ్య శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిండుగా ప్రవహిస్తున్న గోదావరి నది, పెద్దవాగు వైపు ఎవరిని కూడా వీళ్ళనీయొద్దని ప్రతిక్షణం అలర్ట్ గా ఉండాలని అధికారులకు సూచించారు. తహసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిఓ శివచరణ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు, ఆయన వెంట ఉన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి శంకుస్థాపన





**అక్షర విజేత ,చిన్నంబావి :** చిన్నంబావి మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకుమంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు, చేశారు. చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో రూ. ఒక కోటి వ్యయంతో దేవాలయ నిర్మాణం, పర్యాటక శాఖ నిధులు రూ. 3.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్టీలెవల్ కల్చరల్ ఆడిటోరియం పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా అయ్యవారి పల్లి గ్రామ పరిధిలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ను శంఖుస్థాపన చేశారు. అయ్యవారి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి మరియు ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు. అనంతరం చిన్నంబావి మండలంలో 23 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి మిషన్లు ఇవ్వటమే కాకుండా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని వారు అన్నారు .అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు అర్హులు ఉన్న వారికి మాత్రమే మంజూరు చేస్తామని, తప్పుడు నివేదికలు ఇచ్చిన కొంతమంది పంచాయతి సెక్రెటరీలు, వార్డు ఆఫీసర్ల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిన్నంబావి మండల కేంద్రంలో కల్చరల్ భవన నిర్మాణానికి ఒక కోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, విద్యుత్ అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

అత్యధిక సార్లు పట్టుబడ్డ 32 మంది మద్యం బాబులకు పట్టణ సీఐ వెంకటయ్య కౌన్సిలింగ్

ప్రజల శ్రేయసు కొరకు నిరంతరం శ్రమిస్తాం: పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వరకు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు.సూర్యాపేటలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా అత్యధిక సార్లు మద్యం సేవించి పట్టుబడిన వారిని ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తెలిపారు.అదేవిధంగా ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. ఇతర మతస్తుల మనో భావాలను దెబ్బతీయకుండా, సోదరభావంతో పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలని సూచించారు. . ఇతరులను రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు అత్యధిక సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 32 మందికి ఈరోజు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు.

# ఘనంగా బలరామ జయంతి- రైతు దినోత్సవం



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద భారతీయ కిషన్ సంఘ్ ఆధ్వర్యంలో బలరామ జయంతి,రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాముని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి మాట్లాడుతూ భగవాన్ బలరాముడు పురాణ ఇతిహాసాల ప్రకారం భాద్రపద మాస షష్టి రోజున జన్మించాడని ప్రతీక శ్రీకృష్ణ భగవానునికి అన్నయ్య విష్ణుమూర్తి విశ్రాంతి తీసుకునే సర్పమైన ఆదిశేషుని అవతారంగా కూడా పూజిస్తామని, ఉత్తర భారత దేశంలో ఈ రోజును హల్ షష్టి, బలదేవచట్ అని, గుజరాత్ రాష్ట్రంలో రంధన్ చట్ అని కూడా పిలుస్తారన్నారు. వ్యవసాయానికి అధిష్టానదేవత భగవాన్ బలరాముని చేతిలో నాగలి, ముసలము (రోకలి బండ) ఆయుధం గా ఉంటాయి. భగవాన్ బలరాముని వంశస్థులు భూ సంపదను పెంచి పోషిస్తూ, రక్షించే వారని భగవాన్ బలరాముడు స్వయంగా గో ఆధారిత వ్యవసాయం చేసి, పండించిన ఆ పంటలను ముసలము (రోకలి బండ ద్వారా గింజలనుదంచి) ఆహారముగా వినియోగించుకోవడానికి అనుకూలంగా తయారు చేయడం వల్ల, ఆ ధాన్యం విలువ పెరిగి, రైతులకు అధిక ఆదాయం వచ్చేది. దీనినే పండించిన పంటకు విలువ జోడించడం అంటామన్నారు, అందువల్ల నే మనం భగవాన్ బలరాముడు పుట్టినరోజున రైతు దినోత్సవంకూడా జరుపుకుంటామన్నారు. బలరాముడు తన హాలాయుధంతో భూమిని కదిలించగలవాడని విశ్వాసం అందుకే బలరాముడిని పూజిస్తే ప్రకృతి మనకు సహకరించి పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వాసం అని తెలిపారు.ఈ కార్యక్రమం లో భారతీయ కిసాన్ సంఘ్ జగిత్యాల జిల్లా విద్వత్ ప్రముఖ్ తిరుమల శంకర్ , రైతులు ఏద్దండి లింగారెడ్డి, పాతూరి లింగారెడ్డి, కుర్మా మల్లారెడ్డి, గన్నవరం గంగాధర్, తోకల నరేష్, ఆకుల మహేష్, వట్టిమల్ల శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడా దినోత్సవాల వేడుకలు



**అక్షర విజేత ఖమ్మం రూరల్:–** ఖమ్మం రూరల్ మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు . తొలుతఖమ్మం రూరల్ మంగళ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు . తొలుత గిడుగురామ్మూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని దశదిశాల చాటాలని అన్నారు. విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడాకారులుగా ఎదగాలన్నారు క్రీడలకు ప్రాధాన్య ఇవ్వడం వల్ల ఆరోగ్యమే కాక ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు అమృత వర్షిణి జయరాజ్ పాఠశాల పిడి బి కిట్టు వి. యాదగిరి పంజాల ఐలయ్య బి శ్రీనివాసరావు శ్రీదేవి పాల్గొని క్రీడల ప్రాధాన్యతను వివరించారు. గిడుగురామ్మూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని దశదిశాల చాటాలని అన్నారు. విద్యార్థులు క్రీడలపట్ల ఆసక్తిని పెంచుకొని క్రీడాకారులుగా ఎదగాలన్నారు క్రీడలకు ప్రాధాన్య ఇవ్వడం వల్ల ఆరోగ్యమే కాక ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు అమృత వర్షిణి జయరాజ్ పాఠశాల పిడి బి కిట్టు వి. యాదగిరి పంజాల ఐలయ్య బి శ్రీనివాసరావు శ్రీదేవి పాల్గొని క్రీడల ప్రాధాన్యతను వివరించారు.

# ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, ఏర్గట్ల :** వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు, ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని, జాతీయ క్రీడ దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. తెలుగు భాష మధురమైనది అని అమృతం లాంటి భాషను అందరు గౌరవించాలని, దానిలో ఉన్న గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచార్యులు తెలిపారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు ఆటలలో పాల్గొనాలని దానివల్ల మంచి మానసిక శారీరక ఆరోగ్యం లభిస్తుందని తెలిపాడు. పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు గంగాధర్, ప్రవీణ్ శర్మ తెలుగు భాష గొప్పతనాన్ని పద్యరూపాలలో కవితల రూపంలోపిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్యపఠన పోటీలు, కథ పోటీలు, కవితా పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, విజయ్, రాజనర్సయ్య, రాజేందర్, శ్రీనివాస్, గంగా మోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో తప్పులు ఉంటే తెలపాలి

## మండల పంచాయతీ అధికారి శివచరణ్.



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఈ నెల 28/08/2025నా ఏర్గట్ల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ఎంపీడివో కార్యాలయంలో ప్రదర్శించిన్నట్లు ఎంపీవో శివచరణ్ శుక్రవారం తెలిపారు. ప్రదర్శనలో ఉన్న ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే నేడు దరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 31/08/2025 నాటికి పరిష్కరించ బడుతుందని, తుది జాబితాను సెప్టెంబర్ 02నా విడుదల చేయనున్నట్లు అయన తెలిపారు.

# కంటోన్మెంట్ ప్రజల కోసం కొత్త వేదిక

## సమస్యల పరిష్కారానికి 'కంటోన్మెంట్ వాణి'




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, పరిష్కరించడానికి ప్రతినెలా 10వ తేదీన కంటోన్మెంట్ వాణి కార్యక్రమం ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు అధికారులు కూడా పాల్గొనాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ శుక్రవారం సిఈఓ మధుకర్ నాయక్ ని కలసి కోరారు. అనంతరం శ్రీ గణేష్ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి తరహాలోనే, కంటోన్మెంట్ వాణి ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారుల సమక్షంలో విని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అధికారులు వార్డులకే వచ్చి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమం రూపొందించామని వెల్లడించారు. మొదటిగా సెప్టెంబర్ 10న 1వ వార్డులో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. నియోజకవర్గ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గణేష్ పిలుపునిచ్చారు. అలాగే నియోజకవర్గంలోని వర్షాకాల సమస్యలు, జూబ్లీ బస్ స్టేషన్‌లో పార్కింగ్, టాయిలెట్స్, సాయిబాబా హాట్స్‌లో టాయిలెట్స్, చిన్న కమెళాలో రోడ్లు, బోర్‌వెల్‌లు, బస్తీ దవాఖానాల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాలపై కూడా సిఈఓతో చర్చించినట్లు తెలిపారు. వీటిపై సిఈఓ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పరిష్కారం కుదురుతుందని ఎమ్మెల్యే గణేష్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# యూరియా బస్తాల కొరతతో రైతుల ఆగ్రహం




**అక్షర విజేతరాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల, అల్లిపూర్ గ్రామాలలో రైతులు ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటిక్యాల గ్రామానికి వచ్చిన యూరియా కేవలం 230 బస్తాలు మాత్రమే కావడంతో, రైతులందరికీ సరిపడలేదని ఉదయం నుంచే వరుసలో సంచులు,చెప్పులు, బండరాళ్లు పెట్టి గోదాముల ముందు నిల్చొని పడిగాపులు గాసి ఎదురుచూసిన అనేకమంది రైతులకు నిరాశ మిగిలింది. యూరియా బస్తాలు అందగా రైతులు వెనుదిరగాల్సి వచ్చిందని,పంటలు కీలక దశలో ఉండటంతో యూరియా అత్యవసరంగా అవసరమని రైతులు తమ బాధను వెలిబుచ్చారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంవెంటనే సరిపడా యూరియా బస్తాలు పంపిణీ చేయాలని రైతులు కోరుతూ, పంటల సమయానికి యూరియా అందించని పక్షంలో ఆందోళన చేస్తామని రైతుల ఆగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని తెలిపారు.

# కేంద్రం వివక్ష వల్లే ప్రస్తుతం యూరియా కొరత ఏర్పడింది

## కప్పాటి పాండురంగా రెడ్డి



**అక్షర విజేత మహేశ్వర** రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు అందుగులసత్యనారాయణ,ఉండెల బాబురావు,సభావట్ గణేష్ నాయక్,ఏకుల మహేందర్, కురుమ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అసమర్థతో యూరుయా దిగుమతి కాలేదు . రాష్ట్రానికి రావాల్సిన యూరియా సరఫరాలో ఘోరంగా వైఫ్యలం చెందిదని, దీనిని అవకాశంగా తీసుకుని బిఆర్ఎస్ నాయకులు కేంద్ర అసమర్థతను ప్రశ్నించకుండా. రైతులను రెచ్చగొట్టేలా బిజేపితో కుమ్మకై అవగాహన లేకుండా కాంగ్రెస్ ను నిందించడం ప్రజలను రెచ్చగొట్టడం బిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని వారు అన్నారు. రైతులకు ఇప్పటివరకు 7.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ప్రజా ప్రభుత్వం ద్వారా పంపిణీ జరిగింది. ఆగస్టు వరకు కేంద్రం రాష్ట్రానికి 3.94 లక్షల మెట్రిక్ టన్నుల దిగుమతి యూరియా కేటాయించారు. అందులో కేవలం 2.10 లక్షల మెట్రిక్ టన్నులే సరఫరా చేయడం జరిగింది. ఆర్ఎఫ్సిఎల్ రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (రామగుండము ఫర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్) లో 78 రోజులు ఉత్పత్తి నిలిచిపోవడంతో యూరియా రాలేదు. రాష్ట్రానికి 1.69 లక్షల మెట్రిక్ టన్నుల కేటాయింపులో 1.07 లక్షలే సరఫరా చేశారు. మొత్తం 2.58 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడింది. కేంద్ర వైఫల్యాన్ని రాష్ట్రంపై నెట్టాలని చూస్తున్నారు. దేశవ్యాప్తంగా చాల రాష్ట్రాలలో యూరియా కొరత ఉంది. కానీ, తెలంగాణలో మాత్రమే యూరియా కొరత ఉన్నట్లు బీజేపీ నేతలు కలసి బిఆర్ఎస్ నాయకులు అబద్ధాలు చెబుతున్నారు.' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మార్చి నెల నుంచి ప్రతి నెలా కేంద్ర ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాతో ఈ విషయంపై చర్చించారని, రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలు కూడా ఈ సమస్యను లేవనెత్తుతూనే ఉన్నారు పార్లమెంట్ లో కూడా అందులన కూడా చేసారన్న విషయం తెలంగాణాతో పాటు దేశ ప్రజలకు తెలిసునని రైతులకు రెచ్చగొట్టి రాజకీయంగా వునికుని కాపాడుకుందామనే చిల్లర ప్రయత్నాలు మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. గతంలో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తామన్న హామీ ఏమైంది. గతంలో రైతులు సబితా ఇంద్రారెడ్డిని అడ్డుకుని గేరావు చేసిన సంఘటనలను, ఖమ్మం రైతులకు బేడీలు వేసి స్టేషనలో పెట్టి, రోజుల కొద్ది పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయించిన రోజులు సబితా ఇంద్రారెడ్డి, మరిచినట్టున్నారు. అని పాండురంగా రెడ్డి అన్నారు.

# సూర్యాపేట జిల్లా డిప్యూటీ పోస్ట్ మాస్టర్ సునీల్ కుమార్ కు అరుదైన గౌరవం



**విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా డిప్యూటీ పోస్ట్ మాస్టర్ బొజ్జ సునీల్ కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ సర్కిల్ విభాగంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విభాగంలో అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుంచి సేకరించి రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాదు డాగ్ భవన్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్(సిపిఎంగ్ ) పీవీఎస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ బహుమానం అందుకున్నారు. అనంతరం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు సునీల్ కుమార్ ను అభినందించారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సంపాదించి అవార్డు పొందడం పట్ల జిల్లా సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్ తో పాటు ఈస్ట్, వెస్ట్ ఇన్స్పెక్టర్లు , పోస్టుమాస్టర్ ఇతర పోస్టల్ సిబ్బంది సునీల్ కుమార్ ను అభినందించారు.

# కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం

## స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలి

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

## జిల్లాలోని పలు మండలాల ముఖ్యనాయకులతో సమావేశం



**అక్షర విజేత హనుమకొండ వరంగల్ :** గత ఇరవై నెలల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరగుతోందని, ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలను, వాటిని అమలు చేయకపోవడాన్ని వివరించాలని రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ సూచించారు. హనుమకొండ జిల్లా పరిధిలోని పలు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో శుక్రవారం బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో వినయ్ భాస్కర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ కేసీఆర్ మాట్లాడుతూ 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానాన్ని, 10 ఏండ్ల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓటర్ల ముసాయిదా క్షుణంగా పరిశీలించాలని కోరారు. ఓటర్ల జాబితాలోని తప్పులను స్థానిక బీఎల్వోల దృష్టి తీసుకెళ్లి సవరణలు జరిగే విధంగా చూడాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని నూతన ఓటర్ల వివరాలను సరిచూసి వారిని కలిసే ప్రయత్నం చేయాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకున్నా పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పార్టీలోని అందరిని కలుపుకొని పోయి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం వచ్చేలా ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ప్రజలు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని కోరుకుంటున్నారని.. ఈ అవకాశాన్ని పార్టీ శ్రేణులు వినియోగించుకోవాలని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటున్న బీఆర్ఎస్ శ్రేణులు నేటి నుంచి స్థానిక ఎన్నికల ఫలితాలు వచ్చే వరకు మరింత ఐక్యంగా నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక రఘు, బొల్లవేని రాజు, రంజిత్ యాటకాల, గికురు అశోక్, తిరుపతి, బుర్ర రంజిత్, సాంబన్న, శ్రీధర్, చిరంజీవి, మహేందర్ రెడ్డి, రవీంద్ర చారి, రాజు, సాయిరాం, ప్రకాశ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కళాశాలను వెంటనే ఏర్పాటు చేయాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో వివిధ కళాశాల పాఠశాలలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు , మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. మండల కేంద్రంలో అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు నిర్వహిస్తున్నారని, రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి ప్రభుత్వ పెద్దలు మండలంలో జూనియర్ కళాశాలను రాకుండా అడ్డుకుంటున్నారని. ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ విమర్శించారు. హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మొయినాబాద్ మండల కేంద్రంలో ఇప్పటికీ చాలా గ్రామాలు పేదరికంతో అల్లాడుతున్నారని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ఇప్పటి వరకు మండల పరిధిలో కనీసం ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపపోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపేరుతో ఊదరగొడుతున్న ఎమ్మెల్యే, వత్తాసు పలుకుతున్న స్థానిక నేతలుగానీ దీనిని చిన్న విషయంగా కొట్టిపారేసే ప్రయత్నం చేయొద్దని, మొయినాబాద్ మండల పేద విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని, రాజకీయాలకతీతంగా మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసి తమ ఔన్నత్యాన్ని చాటుకుంటే మంచిదని అన్నారు. లేనిపక్షంలో మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండలం అధ్యక్ష కార్యదర్శులు రేష్వంత్, చరణ్ గౌడ్, విష్ణువర్ధన్, సాయిరాం, శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డేర్ అధ్యక్షులు డా అన్వర్ ను కలిసిన జమాతే ఇస్లామీ హింద్ బృందం



**అక్షర విజేత ఖమ్మం:–** డాక్టర్స్ అసోసియేషన్ ఫర్ ది రిలీఫ్ అండ్ ఎడ్యుకేషనల్( డేర్ ) అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన డాక్టర్ అన్వర్ ను జమాత్ ఇస్లామిక్ బృందం కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.డేరా ఆధ్వర్యంలో పేదల కోసం మరిన్ని మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మరియు మెడిసిన్ చదువుతున్న విద్యార్థులకు సరైన సూచనలు సలహాలు అందించాలని సూచించారు. గతంలో కూడా డేర్ నిర్వహించిన మెడికల్ క్యాంపులు, వరద బాధితులకు సహాయ సహకారం పేదలకు చాలా ఉపయోగపడ్డాయి అన్నారు మీరు నిర్వహించే కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ పూర్తి సహకారం అందిస్తుంది అన్నారు ఈ బృందంలో జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా గారు , ఉపాధ్యక్షులు అబ్దుల్ సమీ, మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ పాల్గొన్నారు.

# ముల్కనూర్ మోడల్ స్కూల్లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు




**అక్షర విజేత:చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిరుగుమామిడి మండలంలోని ముల్కనూర్ మోడల్ స్కూల్లో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించే జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్రీడలను నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హర్జిత్ కౌర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడల ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటమే కాక, క్రమశిక్షణ,సహనం,జట్టు భావన వంటి విలువలను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఇన్‌చార్జ్ హెచ్‌ఎం రాములు మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులు గుర్తించి, చదువుతో పాటు క్రీడలలోనూ సమాన ఉత్సాహం కనబరచాలని సూచించారు.ఫిజికల్ డైరెక్టర్ రమ్య యాదవ్ ఆధ్వర్యంలో వివిధ ఆటలపోటీలు నిర్వహించబడ్డాయి. బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. కబడ్డీ,వాలీబాల్,పరుగు పందెం,లాంగ్ జంప్ వంటి ఆటలు విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

## హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్క క్రీడాకారుడు స్ఫూర్తిగా తీసుకోవాలి: ప్రిన్సిపల్ గోవర్ధన్






**అక్షర విజేత అదిలాబాద్ టౌన్ :** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో శుక్రవారం ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ డే ను ప్రిన్సిపల్ గోవర్ధన్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్క క్రీడాకారుడు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోవర్ధన్ మరియు పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. భారతదేశానికి ఒలింపిక్స్???లో తొలి బంగారు పతకం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఒలింపిక్స్???లో హాకీ క్రీడలో వరుసగా మూడు పతకాలు రావడానికి ముఖ్యభూమిక పోషించారని, అందుకే ఆయన జయంతిని భారతదేశం మొత్తం క్రీడాదినోత్సవంగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. క్రీడ ఒక నేత్రం అయితే ...చదువుకో నేత్రం... ఈ రెండింటిని సరి సమానంగా చూస్తూ ముందుకు వెళితే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని, విద్యార్థులు ప్రతిరోజూ కనీసం ఒక గంట బహిరంగ ఆటలు మరియు శారీరక దృఢత్వ కార్యకలాపాలకు కేటాయించాలని ధైర్యం, సంకల్పం, ప్రేరణ మరియు సమానత్వం విలువలు ప్రోత్సహించే సామూహిక కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల అనుసారం నిర్వహించిన క్రీడ మహోత్సవాల పోటీల్లో భాగంగా విద్యార్థులు కబడ్డీ ఖోఖో వాలీబాల్ క్రికెట్ లలో పలు పథకాలు సాధించారు. అదేవిధంగా జాతీయస్థాయిలో పథకాలు సాధించిన ప్రఫుల్ సంపత్ నాయక్ విద్యార్థులను ప్రత్యేకంగా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అభినందించారు. కఠోర శ్రమతో, మొక్కవోని దీక్షతో.. అనునిత్యం పిల్లలకు సేవలు అందిస్తూ .. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అత్యున్న పీహెచ్డీ పట్టాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెండవ వ్యక్తిగా సాధించిన పి ఈ టి జాదవ్ శేకర్ నాయక్ ను ఘనంగా సన్మానించారు .కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీలత ఉపాధ్యాయులు సతీష్, సంతోష్ చందన, దీప, సృజన ,పిటి పీడీలు డాక్టర్ శేఖర్ నాయక్ అతుల్ కుమార్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ



**అక్షర విజేత పరకాల ప్రతినిధి :** పరకాల వాస్తవ్యులు మాదారం పీఏసీఎస్ మాజీ చైర్మన్ డిసీసీబీ మాజీ డైరెక్టర్ పూజారి సాంబయ్య మరణ వార్త విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ రావు శుక్రవారం రోజున పరకాల పట్టణంలోని వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఓదార్చారు. వారు పార్టీ కోసం పడిన కష్టాన్ని గుర్తు చేస్తూ కొండా దంపతులు ఎప్పటికీ వాళ్లకి ఏ కష్టం వచ్చినా మేమున్నామని చెప్పారు అనంతరం అంతిమయాత్రలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రుడికి ' పట్టా ' బిషేకం

### డీఫ్ లెర్నింగ్ టెక్నిక్ అనే అంశంలో పరిశోదన.

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మెన్ డా. నారాయణ చేతుల మీద స్వీకరణ.

అక్షర విజేత నేలకొండపల్లి:- ఉన్నత చదువులు చదవాలనే అతని ఆశయం ముందు పేదరికం పారిపోయింది. పీహెచ్. డి పట్టా పొందాలనే అతని ఉన్నత లక్ష్యం ముందు ' కరోనా 'కష్టాలు తల వొంచాయి. ఒక మారు మూల పల్లెటూరులో అత్యంత నిరుపేద వ్యవసాయ కూలీ దంపతులకు జన్మించిన తాను నేడు గవర్నర్ మరియు ఇస్రో చైర్మెన్ చేతుల మీద పీహెచ్. డి పట్టా అందుకున్న డాక్టర్ బట్టపోతుల వెంకట రత్నం నేటి విద్యార్థి లోకానికి స్ఫూర్తి ధాయకం. నిరుపేద కుటుంబంలో పుట్టి సరస్వతి పుత్రుడిగా ఎదిగిన వెంకట ' రత్నం ' పై ప్రత్యేక కథనం. బాల్యం మరియు విద్యా బ్యాసం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో అత్యంత నిరుపేదలైన వ్యవసాయ కూలీలు బట్టపోతుల ప్రాన్సిస్, రామ లక్ష్మమ్మ దంపతులకు మొదటి సంతానం గా జన్మించిన వెంకట ' రత్నం ' యొక్క ప్రాథమిక విద్య మొత్తం స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే కొనసాగింది. ఒక పక్క పేదరికం వెక్కిరిస్తున్న మొక్కవోని దీక్షతో గ్రామీణ ప్రాంతంలో ఉన్న కూలీ పనులు చేసుకుంటూ ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో కంప్యూటర్ సబ్జెక్టు పై మాస్టర్స్ పూర్తి చేసాడు. పీహెచ్.డి పట్టా కోసం చేసిన పరిశోదనలు 2013 సంవత్సరంలో పీహెచ్.డి ప్రవేశ పరీక్ష రాసి, 2017 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్.డి సీటు పొందాడు. ప్రసిద్ధ విద్యాసంస్థ అయిన చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ లోని అసోసియేట్ ప్రొఫెసర్ డా. లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి ల మార్గదర్శకత్వంలో పరిశోధనలు కొనసాగించారు. 2023 మే నెలలో చేసిన పరిశోధన థీసిస్‌ను విజయవంతంగా సమర్పించారు. అనంతరం 2024 మే నెలలో వైవా, వోసే విజయవంతంగా పూర్తి చేసినందుకు అదే నెలలో డాక్టరేట్ డిగ్రీని ప్రకటించారు. పరిశోధన అంశం గా డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ టూ క్లాసిఫై పెస్ట్ ఫ్రొమ్ అగ్రికల్చర్ డేటా అనే అంశం మధ్యలో రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి కారణంగా అనేక అడ్డంకులు ఎదురైనా, పట్టుదలతో, కృషితో పూర్తి చేసి విజయాన్ని సాధించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ఇస్రో చైర్మెన్ డా.నారాయణ చేతుల మీదగా డాక్టరెట్ ప్రదానం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 84వ స్నాతకోత్సవ వేడుకలో చాన్స్‌లర్ %e% తెలంగాణ గవర్నర్ శ్రీష్ణుదేవ్ వర్మ ప్రత్యేక అతిథిగా హాజరైన ఇస్రో చైర్మన్ డా. నారాయణన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొగుళం చేతుల మీదుగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో పీహెచ్.డి డిగ్రీని అందుకున్నారు. డాక్టర్ వెంకట రత్నం మాట్లాడుతూ. చదువు ద్వారా మాత్రమే ఈ సమాజంలో ఉన్న అసమానతలను రూపు మాపోచ్చని అన్నారు.కష్ట పడి కాకుండా చదువును ఇష్ట పడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవొచ్చని అందుకు నేనే ఉదాహరణ అని స్పష్టం చేశారు. నేటి యువత చెడు వ్యసనాలను విడిచి పెట్టి ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని పిలుపనిచ్చారు. ఈ డాక్టరేట్ పెద్ద బాబాయి బట్టపోటుల దేవదానం లేట్ నకు అంకితం చేస్తున్నానని తెలిపారు.ఎందుకంటే బాబాయి ఆశీస్సులు, ప్రోత్సాహం, మరియు



విద్యలో అందించిన సహాయం లేకపోతే నేను ఈ స్థాయికి రావడం సాధ్యమే కాకపోయేదని అన్నారు. ఈ విజయానికి ఆయన మద్దతు ఎంతో ప్రధాన కారణమని గర్వంగా చెప్పారు.ఈ డిగ్రీ నా వ్యక్తిగత విజయమే కాకుండా, నా గురువులకు నా కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, మరియు నన్ను ప్రోత్సహించిన అందరికీ చెందిన విజయమని నేను గౌరవంగా భావిస్తున్నానని తెలియజేశారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి







### నాడు బి.ఆర్.ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ

### పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు.

### బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు.

అక్షర విజేత ఖమ్మం:- బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికి ఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల 50 వేలు, లక్షకు అమ్ముకుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు, మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్ముల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్ముల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా శ్రమ, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయి ఎంపీ ఈటాల రాజేందర్





అక్షర విజేత, దుండిగల్ :- జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని దుండిగల్ మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ముఖ్య అతిధిగా మల్కాజ్గిరి పార్లమెంట్ ఈటల రాజేందర్ నూతన అత్లేటిక్, బాస్కెట్ బాల్,ఫుట్ బాల్ కోర్ట్ లు ఎంఎల్ఆర్ఐటి కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి తో కలిసిప్రారంభించరు అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం అంటే భారత గడ్డమీద పుట్టిన హాకీ ఒంటి చేత్తో గెలిపించిన భారత మాత ముద్దు బిడ్డ విష్వ విజేత ధ్యాన్ చంద్ జన్మదినం సందర్బంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నాం ప్రపంచంలో ఎక్కడ లేని యువ సంపద కేవలం భారతదేశానికి మాత్రమే ఉన్నది యువత వ్యాసనాలకు దూరంగా ఉంటూ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని అన్ని క్రీడల్లో రానించి దేశానికి గొప్ప పేరు తీసుకొని రావాలని సూచించారు. ప్రస్తుతం దేశానికి ఒక గొప్ప నాయకులు నరేంద్ర మోడీ దేశాన్ని వృద్ధిలో 11 వస్తానం నుండి నాల్గవ స్థానానికి తీసుకువచ్చారు త్వరలో మొదటి స్థానానికి వచ్చే రోజు త్వరలో ఉందన్నారు. దానికి ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువకులు మేకిన్ ఇండియా లో భాగంగా దేశంలో నైపుణ్యంతో నూతన నిర్మాణానికి నాంది పలికి మరియు స్వదేశీ వస్తువులు ప్రోత్సహించాలని సూచించారు.క్రీడల ద్వారా శ్రమ, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరేలా క్రీడా సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ , ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు సెన్సార్ బోర్డు మెంబెర్ దాసరి శ్యామ్ రావ్,జిల్లా,ఉపాధ్యక్షులు ఎంబరి ఆంజనేయులు,రోజా, కార్యదర్శి రాజ్ కుమార్,కోశాధికారి కొమ్ము ప్రశాంత్,శ్రీధర్ గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్, హరీష్ రావుల అవినీతిని అసెంబ్లీలో ఎండగడతాం

### బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్, బీజేపీ లకు చిత్తశుద్ధి లేదు

### మీడియా సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టులో అతి పెద్ద కుంభకోణం జరిగిందని, ఇందుకు బాధ్యులైన కేసీఆర్,హరీష్ రావు లను అసెంబ్లీలో ఎండగడతామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. కాళేశ్వరం అవినీతి నివేదికను అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెడతామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు లక్ష కోట్లు ఖర్చు పెట్టిన ప్రాజెక్టు నిర్వీర్యం అయిందని ఆరోపించారు. వందేళ్ళు ఉండాల్సిన ప్రాజెక్టు మూడేళ్ళకే కూలినా మేము తప్పు చేయలేదని బీఆర్ఎస్ పార్టీ చెబుతుందన్నారు. కాళేశ్వరం అవినీతిపై కమిటీ ఇచ్చిన నివేదిక అసెంబ్లీలో పెట్టబోతున్నామన్నారు.కేసీఆర్, హరీష్ దోషులుగా తేలారని అసెంబ్లీ వేదికగా వారిద్దరిని దోషులుగా నిలబెట్టబోతున్నామన్నారు. ముందు నుంచి ఘోష్ కమిటీని వ్యతిరేకిస్తున్న కేసీఆర్ నివేదిక వచ్చాక నిలిపివేయాలని కోర్టును ఆశ్రయించడం చూస్తే తప్పు చేసినట్టు అర్థమవుతుందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టామన్నారు.ఢిల్లీలో కూడా ధర్నా చేశామని, బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో మద్దతిచ్చి పార్లమెంట్ లో మద్దతు ఇవ్వడం లేదన్నారు. బిసి రిజర్వేషన్ల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ లకు చిత్తశుద్ధి లేదన్నారు. కొత్తగా రిజర్వేషన్లలో ఎవరినీ యాడ్ చేయలేదన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ముస్లింలు బీసీల్లో ఉన్నారని ఈ వంకతో రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బీజేపీ పార్టీ వారు పాలించే రాష్ట్రాల్లో ముస్లింలను తొలగించి చూపాలన్నారు. వందేళ్ళలో లేనంత వరద వచ్చిందని రూరల్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలను వరద ముంచెత్తిందన్నారు. ప్రాణనష్టం జరగకున్నా ఆస్థి నష్టం జరిగిందన్నారు. వరదలపై ఎప్పటికప్పుడు స్పందించి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకున్నామన్నారు. వరదల వల్ల జరిగిన నష్టం విషయమై నివేదికలు తెప్పిస్తున్నామని ప్రభుత్వం అన్ని విధాల వరద బాధితులను ఆదుకుంటుందన్నారు.

# పేదవారికి పక్క గృహం దామన్న ఆలోచన:29 వ వార్డ్ మాజీ కౌన్సిలర్

### అనంతుల యాదగిరి గౌడ్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిది : సూర్యాపేట జిల్లా కేంద్రం లో గల స్థానిక 29 వ వార్డ్ లో మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంపూర్ణ సహకారం తో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణా రెడ్డి పర్యవేక్షణ లో మాజీ వార్డ్ కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం పట్టా అందించటం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి పేద వారికి సొంతింటి కల ను నిజ్జం చేయగల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు రానివారు అధైర్య పడవద్దు అని,ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని అన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు పర్యటన విజయవంతం చేయండి

### చొప్పదండి బిజేపీ సమావేశంలో మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్.



అక్షర విజేత చొప్పదండి : సెప్టెంబర్ మూడవ తేదీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు కరీంనగర్ పర్యటిస్తున్న సందర్భంగా చొప్పదండి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చొప్పదండి రూరల్ మండలం బిజెపి పార్టీ ఇన్చార్జి మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ కార్యకర్తలను కోరారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచ్ వార్డ్ మెంబర్ సింగిల్ విండో డైరెక్టర్ చైర్మన్ వరకు ప్రతి స్థాయిలో బీజేపీ కార్యకర్తలు విజయం సాధించి ప్రాతినిధ్యం వహించాలని ప్రజలకు నరేంద్ర మోడీ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలు చేరవేయడంలో ముందుండాలని ఇందుకు తగ్గ విధంగా సమయత్తం కావాలని కోరారు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల పట్ల ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సింహభాగం జడ్పిచైర్మన్లు , ఎంపీపీలను గెలుచుకోబోతున్నదని ఆయన జోష్యం చెప్పారు. చొప్పదండిలో గతంలో స్థానిక ఎన్నికలలో మంచి ఫలితాలు సాధించడమే కాకుండా కార్యకర్తలు ప్రజలకు అనేక పనుల్లో చేదోడు వాదోడుగా ఉన్నారని, ఇదే స్ఫూర్తిని ప్రతి కార్యకర్త కొనసాగించి మండల పరిషత్ జిల్లా పరిషత్ సర్పంచి స్థానాలని కైవసం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ ఫోరం మండల మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, దేశాయిపేట సర్పంచ్ గుంట రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు గొల్లగట్టయ్య, స్థానిక సంస్థల మండల కన్వీనర్ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య, మావురం సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విలాసగారం అంజయ్య, గన్ను నరసింహారెడ్డి, తాటికొండ కుమార్, జక్కుల శంకర్, అంజయ్య, గుండె వెంకటేష్,ఎడ్ల సురేష్, యముండ్ల రవి, శేఖర్, సింగసాని కనకయ్య, గొల్లపల్లి మునీందర్, దామెర మధుసూదన్ రెడ్డి, ఏనుగు దామోదర్ రెడ్డి, కుక్కల అంజయ్య, గుంట ఐలయ్య , కొమ్ము రమేష్, మద్ది పరశురాములు, గంగారెడ్డి , తమ్మడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరస్థాయిలో వైర్లు తెగిబడిన అందుబాటులో లేని విద్యుత్ సిబ్బంది

### ఐదు గంటలు విద్యుత్ అంతరాయం జరిగిన పట్టించుకోని అధికారులు.

### సమాచారం అందించిన స్పందించని ఏఇ రాములు.





అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- అబ్దుల్లాపూర్ మెట్ మండల్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ రాజీవ్ గృహకల్ప కాలనీలో బ్లాక్ నెంబర్ 11 వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ అవుట్ పుట్ వైరు తెగి ప్రమాదకర స్థాయిలో కింద పడిపోయింది. దీనివల్ల విద్యుత్ అంతరాయం జరిగింది. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు ఉదయం 6 గంటలకు విద్యుత్ అంతరాయం జరిగింది. అని సమాచారం ఇస్తే మధ్యాహ్నం 1.30 గంటల వరకు కూడా పట్టించుకోని విద్యుత్ అధికారులు, ఈ విషయంపై ఇంజాపూర్ సెక్షన్ ఏఇ రాములుకి సమాచారం అందియ్యడానికి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా లిఫ్ట్ చేయని ఏఇ రాములు, అసలు ట్రాన్స్ఫార్మర్ విషయానికొస్తే కనీసం మెయింటెనెన్స్ కూడా లేదు, ట్రాన్స్ఫార్మర్ ఎల్లి పిసి క్లాంపు మొత్తం డామేజ్ అయింది, అది కాకుండా ట్రాన్స్ఫార్మర్ ఏబి స్విచ్ కూడా పనిచేస్తలేదు, డిస్ట్రిబ్యూషన్ బాక్స్ కూడా సరిగ్గా లేదు, ట్రాన్స్ఫార్మర్ కు చెట్లు అల్లుకుపోయి తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతుంది. దీనివల్ల ఐదు గంటలు విద్యుత్ అంతరాయం జరిగిన అధికారులలో మాత్రం ఎటువంటి చలనం లేదు అన్నట్లుగా ఉండిపోయారు. ఈ విషయాన్ని విద్యుత్ తుర్కయంజల్ డివిజన్ ఏడి కి తెలియజేస్తే వెంటనే స్పందించిన ఏడి సిబ్బందిని పంపి తాత్కాలికంగా పరిష్కారం చేయించినారు. ఒకవక్క స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అకాల వర్షాల పట్ల విద్యుత్ అంతరాయం జరగవచ్చని ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కార దిశగా పనిచేయాలని అధికారులకు పలుసార్లు ఆదేశించిన కూడ విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడం లేదు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ఆ ట్రాన్స్ఫార్మర్ కు రిపేర్ చేయించి విద్యుత్తు అంతరాయం జరగకుండా చూడాలని కాలనీ వాసులు తెలిపారు.

# పెద్ద శంకరంపేట్ పట్టణంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్: పెద్ద శంకరంపేట పట్టణంలోని ఇందిరా కాలనీ, మరియు వడ్డెర కాలనీలో భారీ వర్షాలతో అతలాకుతలమై, వడ్డెర కాలనీలో వడ్డే నరేష్ కూలిన ఇల్లు ను సందర్శించిన మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఇందిరా కాలనీ లో మురికి కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందని, మొన్న కురిసిన భారీ వర్షాలకు కాని మొత్తం చెరువులా మారిందని, దీపం వెలగడం లేదని, వీధులు శుభ్రం చేయడం లేదని కాలనీవాసులు వారి బాధలను చెప్పారు. మీ ఇబ్బందులు అన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొందరగా పరిష్కరమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చారు. వారితోపాటు మండల మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, %రాజా% చైర్మన్ సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపిటిసి దత్తు, మాజీ సర్పంచులు అశోక్, శంకర్ గౌడ్, విఠల్ గౌడ్, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, బూత్యారి సుభాష్, , %రాజా% వైస్ చైర్మన్ అంజయ్య, నాందేడ్ దుర్గయ్య.

## రాష్ట్రం లో యూరియా కోసం రైతులు పడిగాపులు

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్ :** యూరియా కోసం రైతన్నలు తిప్పలు పడుతున్నారని మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి అన్నారు.శుక్రవారం జగదేవపూర్ మండలంలోని హెచ్ ఏ సి ఏసర్వీసింగ్ సెంటర్ ,శివాలయం రోడ్డు పిండి గిర్ని ఎదురుగా వద్ద రైతులు పెద్ద ఎత్తున చేరుకొని క్యూలో పట్టా పాస్ పుస్తకాలు పెట్టి పడి కాపులు కాస్తున్నారు. యూరియా కోసం బారులు తీరిన రైతులతో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి మాట్లాడారు కొన్ని రోజులుగా యూరియా కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్నామని, ఒక ఆధార్ కార్డుకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని మధుసూదన్ రెడ్డి తో వాపోయిన రైతులు ఈ ప్రభుత్వం వచ్చాక తమ బతుకులు ఆగం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు.. ఈ సందర్భంగా మండల బి అర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అధైర్య పడవద్దని, రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు,వ్యవసాయ అధికారులతో మాట్లాడి, యూరియా బ్యాగుల సరఫరా పెంచాలని డిమాండ్ చేశారు. తెల్లవారుజామున నుండి సుమారు 200 మందికి పైగా రైతులు కేంద్రానికి చేరుకొని బారులు తీరారు అన్నదాతల అవసరాలకు సరిపడా యురియా సరఫరా చేయాలని కోరారు, బీఆర్ఎస్ పదేళ్ల పానాలలో రైతులకు ఎలాంటి యూరియాకు ఇబ్బందులు ఎదుర్కోలేదు కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని చేస్తుందని భావించినప్పటికీ ఒరిగిందేమీ లేదు ఉదయం నుంచి 300 మంది రైతుల వరకు లైన్లో ఉన్నారు అని. తెల్లవారుజామున కొద్ది మంది రైతులకు మాత్రమే యూరియా దొరికిందని అర్హులైన రైతులకు దొరకలేదు. ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఈనెల 30 న మందకృష్ణ మాదిగ జరుప తలపెట్టు సభను జయప్రదం చేయండి

**ఎల్.భద్రం మాదిగ ఎమ్మార్పీఎస్ ముదిగొండ మండలం ఇంచార్జి**



**అక్షర విజేత ముదిగొండ:-** ఆగస్టు 30వ తారీఖున నేలకొండపల్లిలో శ్రీకర్ ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగులు వృద్ధులు ఆసరా మొదలగు పింఛన్లను నెలకు అదనంగా 2000 రూపాయలు పెంచుతామని తమ మేనిఫెస్టోలో పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా తాత్సారం చేస్తూ నిమ్మకు నీరెత్తినట్టుగా ఉండి ఆర్థిక వెనకపాటుకు గురైన వర్గాల సీత కన్ను వేసి పింఛన్ల పెంపును తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ పింఛన్ల పెంపుకై నేలకొండపల్లి మండలంలో నేలకొండపల్లి గ్రామం నందు శ్రీకర్ ఫంక్షన్ హాలులో జరుప తలపెట్టు సభను జయప్రదం చేయుటకు అన్ని రకాల పింఛన్దారులు అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు బహుజన ఉద్యమకారులు వివిధ రకాల కార్మిక కర్షక సంఘాల వారు పింఛన్ పెంపు గోరు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయవలసిందిగా కోరనైనది.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పేదలకు త్వరగా అందించే విధంగా చూడాలి కలెక్టర్ ని కోరిన మాజీ ఎమ్మెల్యే



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్దశంకరంపేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల చెక్కుల కొరకు అప్లికేషన్ పెట్టుకున్న లబ్ధిదారులకు దాదాపు సంవత్సరంన్నర నుండి పెండింగ్ లో ఉన్నందున నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈరోజు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ. కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు పార్టీ భేదాలు చూడకుండా అందరికీ కళ్యాణ లక్ష్మి ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు.మా టిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశామని తెలిపారు.కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించి తొందర్లో వచ్చేలా చర్య తీసుకుంటామని చెప్పారు..వారితోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ వైఫ్ ఎంపీపీ రమేష్, ఎంపీటీసీ దత్తు, నాయకులు సుభాష్, మాడిశెట్టిపల్లి సర్పంచ్ అశోక్, నాందేడ్ దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలింపుపై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ చంద్రశేఖర్ గౌడ్.**




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని తరలిస్తున్నట్టు ఆందోళన చెందుతున్న రియాక్టర్లు, రాజకీయ నాయకులు ఆందోళన చెందొద్దని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఇబ్రహీంపట్నం మండలంలోని ఏర్పాటు చేయిస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈ చంద్రశేఖర్ గౌడ్ (మామ) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఇబ్రహీంపట్నం నుంచి తరలిస్తున్నట్టు రియాటర్లు, రాజకీయ నాయకులు ఆందోళన చేస్తూ ఇబ్రహీంపట్నం నుంచి సబ్ రిజిస్టర్ ఆఫీస్ ని తరలించొద్దని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ఒక్కరు కూడా ఆందోళన చెందొద్దు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం హెడ్ కోటర్ కాబట్టి ఎమ్మెల్యేతో మాట్లాడి ఒప్పించి ఇబ్రహీంపట్నం మండలంలోని సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని నిర్మాణం చేస్తామని తెలియజేస్తున్నాను. కాబట్టి ఇబ్రహీంపట్నం మండలానికి సంబంధించిన చుట్టుముట్టు గ్రామాలకు సంబంధించిన, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలకు సంబంధించిన, రియాక్టర్లు గానీ, రాజకీయ నాయకులు గానీ, ఆందోళన చెందుద్దని ప్రతి ఒక్కరికి సమన్యాయంగా ఇబ్రహీంపట్నంలోనే సబ్ రిజిస్టర్ కార్యాలయము ఉంటుందని లేనిపక్షంలో ఔటర్ రింగ్ రోడ్ సమీపంలోనైనా ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏ విధంగానైతే ఇబ్రహీంపట్నం మండలంలో ఉందో అదేవిధంగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ కూడా ఉంటుందని తెలిపారు.

# భారీ వర్షాలు వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాపన్నపేట మాజీ ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి**



**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రస్తుతం భారీ వర్షం కురుస్తున్న దృష్ట్యా మరో 24 గంటల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా వరదల పట్ల పాపన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట మండల ప్రజలకు మాజీ ఎంపిపి పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్పితే బయటకు రావద్దన్నారు.ప్రయాణాలు వాయిదా వేసుకోని, అవసరం లేనిది బయటకి తిరగవద్దన్నారు. అందరూ క్షేమంగా ఇంట్లోనే ఉండాలన్నారు. గ్రామంలోని చెరువులు కుంటలు తెగిపోయే సూచన కనిపిస్తే సమాచారన్ని ఎంఆర్ఓ లేదా ఎస్ఐ, ఇరిగేషన్ అధికారులు, ఎంపిడిఓ, లేదా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టి కి తీసుకరావాలన్నారు.ఏ గ్రామం లో నైనా అలా జరిగితే భయపడ వద్దు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం.. వెంటనే పైన తెలిపిన విధముగా సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు పంట పొలాలు చాలా వరకు నీట మునిగినవని,పొలం చూసి వద్దామని రైతులు పొలాల వద్దకు ప్రస్తుతం వెళ్ళవద్దన్నారు. విద్యుత్ తీగల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాల దృష్ట్యా విద్యుత్ పోల్స్ ను స్తంభాలను తాకవద్దన్నారు.ముఖ్యంగా సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల , ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వస్తున్నది. సింగూర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా భారీగా నీటి విడుదల చేశారు.మంజీర ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు, చేపల వేటకు పోయే వారు వర్షాలు తగ్గి నీరు తగ్గే వరకు జాగ్రత్తగా ఉంటూ ఎక్కడికి వెళ్లరాదని విజ్ఞప్తి చేశారు.అలాగే చేపల సంఘం సోదరులు చాప పిల్లలు చెరువులోంచి వెళ్లి పోతాయని అలుగుకు అడ్డముగా వలలు కట్టవద్దన్నారు. అలా చేస్తే చెరువులు పూర్తి స్థాయిలో నిండి ఉన్నవి కనుక వలలకి చెత్త,గడ్డి,అలము తట్టుకొని నీళ్లు ఇంకా నిండి పొయ్యి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదము ఉందని, వలలు కట్టకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఏ గ్రామంలో నైనా అలా కడితే స్థానిక ప్రజా ప్రతినిధులు గుర్తించి వారికి జరిగే నష్టం వివరించి వెంటనే తొలగించాలన్నారు. వరదల వల్ల ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక నాయకులకు, అధికారులకు తెలపాలని, లేదా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఎల్లాపూర్ వంతెన పై నుండి నీరు ప్రవాహం తగ్గిందన్నారు.ఏడుపాయల్లో వనదుర్గా ప్రాజెక్టు పై నుండి , వనదుర్గాదేవి ఆలయం ముందు నుండి భారీగా వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు. పాపన్నపేట మండలంలో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. ముఖ్య మైన విషయం ఏమనగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండరాదాని తెలిపారు. స్థానిక నాయకులు అలాంటి ఇండ్లను గుర్తించి స్థానిక పంచాయతీ సెక్రటరీ లతో చర్చించి వారిని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గానీ స్కూల్ లలో గానీ ఉంచే విధముగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి ప్రాణము వారి యొక్క భద్రత అత్యంత ముఖ్యం అని చందన ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అభివృద్ధిలో భాగంగానే కూల్చివేతఅభివృద్ధిని అడ్డుకోవడం బిఆర్ఎస్ నాయకులకు తగదు



**అక్షర విజేత, గణపురం:** గణపురం చెరువు కట్ట పై టూరిజం హబ్ ఏర్పాటులో భాగంగా రోడ్డు విస్తరణ చేయడం జరుగుతుంది, కట్టకు రిటర్నింగ్ వాల్ రోడ్డు వేయడం జరుగుతుంది,తొలగించిన సంత స్థలంలో ఒక ఎకరం ప్లేస్ లో సీసీ రోడ్డు వేసి టాయిలెట్స్ వెనుకకు జరిపి కట్టి అదే ప్లేస్ లోసంత నిర్వహణ బతుకమ్మ ఆడుకునే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇట్టి కూల్చివేతకు ఐబీ అధికారుల పర్మిషన్ తీసుకొని అధికారులే దగ్గరుండి కూల్చి వేయడం జరిగింది. దానిని బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోకుండా, ఎమ్మెల్యే ను బదనం చేస్తున్నారు, బిఆర్ఎస్ నాయకులకు ఇన్ని రోజులు గుర్తుకు రాలేదా మా ఊరి సంత ఏ రోజైనా దానిలో సంత నిర్వహించార. సొంత జరిగితే రోడ్డుమీనే జరుగుతుంది 10 సంవత్సరాలు అధికారంలో ఉండి మా ఊరి సంతలో ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను గాని ప్రజా ప్రతినిధులను గాని అడిగిన పాపాన పోలేదు వేసిన తాళం వేసినట్టే ఉండేదని కాంగ్రెస్ పార్టీ మండల పక్షాన మీకు తెలియజేయడం జరుగుతుంది. భూపాలపల్లి శాసనసభ్యులుగా ఎన్నికై 20 నెలల కాలంలో ఘనపురం చెరువు కట్టకు సిసి రోడ్డు, గణపేశ్వరాలయం కు సిసి రోడ్డు అదే విధంగా 100 ఫీట్ల రోడ్డు మంజూరు చేయించుకొని వచ్చి గణపురం మండలం భూపాలపల్లి ని అభివృద్ధి పథంలో ముందు వరుసలో ఉంచిన మా నాయకుడిని చూసి కళ్ళు ఓర్వలేక ప్రజల ఆస్తిని ధ్వంసం చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు చౌకబారు మాటలు మాట్లాడుతున్నారు .అన్ని విషయాలను ప్రజలు గమనిస్తున్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్తారని తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్ . మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. మండల కోఆప్షన్ సభ్యులు ఎం డి చోటేమియా, మాజీ సర్పంచ్ నారగని దేవేందర్, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, వార్డు మెంబర్లు గంధం ఓదాకర్,మామిళ్ల మల్లేష్, ఎస్ కే జానీ, ఎస్ కే సైదులు, దేవేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు

**కోకట్ కాగ్ననది గణేష్ నిమజ్జన ప్రదేశాన్ని సందర్శించిన అధికారులు**





**అక్షర విజేత, తాండూరు :** తాండూరులో గణేష్ నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు సూచించారు.శుక్రవారం యాలాల మండలం కోకట్ కాగ్న నదిని సందర్శించారు. ఆదివారం జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డితో పాటు మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో పాటు హిందూ ఉత్సవ సమితి సభ్యులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను ఆరా తీశారు. వినాయకులు తరలించే రూట్, నిమజ్జనం చేసే ప్రదేశంను చూశారు. నిమజ్జన స్థలం వద్ద బారికేట్లు, విద్యుత్ సదుపాయాలు, సిబ్బంది వివరాల గురించి అడిగితెలుసుకున్నారు. ఆయా శాఖల నుంచి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, నిమజ్జనోత్సవంలో ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. తాండూరు నుంచి వచ్చే వినాయకుల నిమజ్జనం గురించి హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్ లకు వివరించారు. అనంతరం ఎస్పీ నారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాండూరులో వినాయక నిమజ్జనం ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా దృష్టిసారిస్తున్నామన్నారు. నిమజ్జనంను దృష్టిలో ఉంచుకుని 300 పోలీసు సిబ్బందితో బందోబస్తు ఉంటుందని, 4గురు డీఎస్పీ, 10 మంది సీఐలు, 25 మంది ఎస్ఐలు, ప్రత్యేక బృందాలు, పోలీసు సిబ్బంది నిమజ్జనం బందోబస్తులో పాల్గొంటారని వెల్లడించారు. వినాయక నిమజ్జన ఉత్సవాలను ప్రశాతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యాదగిరి, విద్యుత్ డీఈ భానుప్రసాద్, తాండూరు రూరల్ సీఐ నగేష్, ఎస్ఐలు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పదోన్నతులు కల్పించిన పండిత బాంధవులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**



**అక్షరవిజేత, రాయికల్:** రాష్ట్ర వ్యాప్తంగా గత సంవత్సరం భాషా పండితుల అప్ గ్రేడేషన్ అనంతరం మిగిలిపోయిన హిందీ, తెలుగు, ఉర్దూ తదితర భాషా పండితులతో పాటు ఉపాధ్యాయులకు కూడా న్యాయ పరంగా ఎన్ని ఆటంకాలు, సమస్యలు ఉన్నా అధిగమించి స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు కల్పించిన పండిత బాంధవులు ముఖ్యమంత్రి కి, రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అదేవిధంగా 2024 డీఎస్సీ ద్వారా నియామకమైన భాషా పండితులను కూడా అప్గ్రేడ్ చేసి అప్గ్రేడేషన్ ప్రక్రియను సంపూర్ణం చేయాలని కోరారు. గత 20-25 సంవత్సరాల నుండి భాషా పండితుల పదోన్నతుల సమస్యల సాధన ప్రక్రియ లో 2002 నుండి రాయికల్, మల్లాపూర్ మండల శాఖ, జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర శాఖ సహాధ్యక్షులుగా చేసిన ఎనలేని పోరాటం, ఉద్యమం ఎంతో అనుభూతిని కలిగించిందని స్వామి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు యం.డి అబ్దుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి తిరుమల కాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దండె రాజేందర్, చంద సత్యనారాయణ, కటుకం నరేందర్, అన్నారంభట్ల సూర్య నారాయణ, రాజేశం, నేరెళ్ళ శ్రీకాంత్, సురేష్, నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పాములపర్తి ప్రధాన రహదారిపై కుక్కల స్వైర విహారం

**భయాందోళనలో ప్రయాణికులు**

**అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలనిగ్రామస్తులు,ప్రయాణికుల ఆవేదన**



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామ ప్రధాన రహదారిపై కుక్కల బెడదతో గ్రామస్తులు ప్రయాణికులు హడలిపోతున్నారు.శుక్రవారం రోజు పాములపర్తి నుండి మర్కూక్ వైపు వెళ్లే రహదారిపై పదుల సంఖ్యలో కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రయాణికులను భయాందోళనలకు గురిచేస్తున్నాయి,బైక్ పైన వెళ్లే ప్రయాణికులను వెంబడించి భయాందోళనకు గురిచేస్తున్నాయి.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని కుక్కలు లేకుండా చూడాలని,గ్రామస్తులు ప్రయాణికులు అధికారులను నాయకులను వేడుకుంటున్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న మదిశెట్టి రాజేశ్వరి

**మల్లారెడ్డి చేతుల మీద అందుకున్న డాక్టరేట్ పట్టా ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అవుతున్న తల్లిదండ్రులు..**









**అక్షర విజేత, కీసర నాగారం:** మేడ్చల్ జిల్లా కీసర మండలం మున్సిపాలిటీ పరిధిలోని నగరం మున్సిపాలిటీ పరిధిలోని అన్నమయ్య కాలనీకి చెందిన మదిశెట్టి శ్రీనివాస కూతురు మదిశెట్టి రాజేశ్వరి మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ లో మినిస్టర్ మల్లారెడ్డి చేతుల మీదుగాడాక్టర్ ఎటు పొందడం జరిగింది. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచి ఫస్ట్ ర్యాంకులో పాస్ అయి డాక్టర్ పొందడం జరిగింది అంతేకాకుండా ఎంతోమంది యువతి యువతలకు ఆదర్శంగా మినిస్టర్ మల్లారెడ్డి క్షేత్రం మీద డాక్టరేట్ పొందడం జరిగింది. ఇది పొందడమే కాకుండా తల్లిదండ్రులకు ఈ సంఘటన గర్వకారణంగా నిలిచింది.

## ఎమ్మెల్యే సహకారంతో సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఆపద్బాంధవుడు.!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!**



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని బిజిలి పూర్ గ్రామానికి చెందిన మొండి నర్సింలు కు సీఎం రిఫండ్ 51000 వేల రూపాయల చెక్కును. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో, శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి ప బ్బామహేష్ గుప్తా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య, పజిల్, దొడ్ల అశోక్, మాజీ గ్రామ వార్డు సభ్యులు ముయ్యడి సింహం, మరియు పబ్బ మహేష్ గుప్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

### తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు

**అక్షర విజేత ఖమ్మం:-** కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 1న మధ్యాహ్నం 2.00 గంటలకు సిపిఎస్ రద్దు కై టీజీజాక్ చైర్మన్ వి లచ్చి రెడ్డ టీజీసీపీసేయురాష్ట్ర కమిటీలు.... సీపీస్ రద్దుకై తలపెట్టి న చలో హైదరాబాద్ ప్రోగ్రామును ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుసీపీస్ ఉద్యోగులకు నామినల్ గా పెన్షన్ ఉంటుంది ఇది నష్టదాయకం, నెలకు 10,000/- లోపే ఉంటుంది సీపీస్ ఉద్యోగి పదవి విరమణ చేసిన తర్వాత.. డి ఏ, పి ఆర్ సి లు రావు, హెల్త్ కార్డు వర్తించదు, సీపీస్ ఉద్యోగి దాచుకున్న డబ్బులో కేవలం 60% మాత్రమే ఇస్తారు, అందులో స్టేట్ జీఎస్టీ మరియు సెంట్రల్ జిఎస్టి కట్ చేస్తారు, సీపీస్ ఉద్యోగికి పెన్షన్ కమ్యూటేషన్ సౌకర్యం ఉండదు. సీపీస్ ఉద్యోగి పదవి విరమణ అనంతరం మరణిస్తే ఆ కుటుంబనికి ఎటువంటి పెన్షన్ సౌకర్యం వర్తించదు, ఇలా ఎన్నో నష్టదాయకమైన అంశాలు ఉన్న నేపథ్యంలో పదవీ విరమణ పొందిన తర్వాత ఆర్థికపరమైన....ఆరోగ్యపరమైన.... సామాజికపరమైన సమస్యలను ఎదుర్కోవడంబహుకష్టమవుతుంది అందుకే రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ సీపీస్ ను రద్దు చేయించుకొని. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయించుకొనుటకు టీజీజాక్ చైర్మన్ వి లచ్చి రెడ్డి మరియు టీజీసీపీసేయు లు తలపెట్టిన సెప్టెంబర్ 1 చలో హైదరాబాద్ ప్రోగ్రాం ని వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉన్నది. ఒపీస్ వలన పూర్తి భద్రతతో కూడుకున్న పదవి విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కలిగి ఉన్నది. ఒపీస్ ఉద్యోగిపదవి విరమణ అనంతరం కూడాడి ఏ మరియుపి ఆర్ సి లు ఇస్తారు, ఒపీస్ ఉద్యోగి. పదవీ విరమణ చేసిన అనంతరం మరణిస్తే అతని పెన్షన్ బేసిక్ నుండి 50% అతని భార్యకి చెల్లిస్తారు పెన్షన్ గా, జీపీఫ్ అమౌంట్ మొత్తం ఇంట్రెస్ట్ తో చెల్లిస్తారు, ఒపీస్ ఉద్యోగి పదవి విరమణ చేస్తే కుటుంబానికి కూడా హెల్త్ సౌకర్యం ఉంది, ఒపీస్ ఉద్యోగి పదవీ విరమణ చేసేటప్పుడు పెన్షన్ 40%కమ్యూటేషన్ అమ్ముకోవచ్చు. ఈ విధంగాఒపీస్ ఉద్యోగులకు అనేకమైన సౌకర్యాలు కలిగి ఉన్నాయి. అందుకే ప్రతి సిపిఎస్ ఉద్యోగి బాధ్యతగా కదిలి వచ్చి మన ఐక్యతను చాటి చెప్పి... మన సమస్య తీవ్రతను ప్రభుత్వాలకు తెలియజేసి వారిచ్చిన



మ్యానిఫెస్టో హామీని అమలు చేయించుకొనుటకు చలో హైదరాబాద్ ప్రోగ్రాం జయప్రదం చేయాలన్నారు. అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పూర్వ వీఆర్వో, వీఆర్ఏ సోదర సోదరీమణులు అందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు.

# ప్రొఫెసర్లు నల్ల బ్యాడ్జీలతో వర్సిటీలో రాజకీయం చేయడం సిగ్గు చేటు

### పదవి విరమణ వయసు 65 కు పెంచితే మా పరిస్థితేంటని

### ఆందోళనకు దిగిన ఏజీ వర్సిటీ విద్యార్థులు

**అక్షర విజేత రాజేంద్రనగర్ :** పాఠాలు చెప్పాల్సిన ప్రొఫెసర్లు నల్ల బ్యాడ్జీలతో వర్సిటీలో రాజకీయం చేయడం సిగ్గు చేటని, ప్రొఫెసర్ల పదవి విరమణ వయసు 65 కు పెంచితే మా పరిస్థితేంటని ఏజీ వర్సిటీ విద్యార్థులు ఆందోళనకు దిగారు. పాలిటిక్స్ చేయకుండా పాఠాలు చెప్పాలని హితబోధ చేసారు. రీసెర్చ్ మీద దృష్టి పెట్టు, నూతన వంగడాలను కనిపెట్టు విద్యార్థులకు వ్యవసాయ విద్యను అందించాలని రైతులకు వ్యవసాయ విస్తరణ సేవలు అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వ్యవసాయ వర్సిటీలోనీ ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును ఎట్టి పరిస్థితిలో పెంచొద్దంటూ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వర్సిటీలోని జయశంకర్ సార్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ వర్సిటీలో మాకు పాఠాలు చెప్పాల్సిన ప్రొఫెసర్లు పాలిటిక్స్ చేస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కొంతమంది ప్రొఫెసర్లు టాసా అనే పేరు మీద ప్రతిరోజు యూనివర్సిటీ అధికారులను కలుస్తూ వర్సిటీ పరిపాలన సక్రమంగా జరగకుండా అడ్డుపడడం బాధాకరణమన్నారు. ప్రొఫెసర్లు తమ పర్సనల్ ఎజెండా కోసం వర్సిటీ అధికారులపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం



వర్సిటీలలో పనిచేసే ప్రొఫెసర్ల పదవి విరమణ 60 నుండి 65 కు పెంపు అనేది కేవలం ట్రెడిషనల్ యూనివర్సిటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేస్తూ జీవో విడుదల చేసిందని, అందులోనే టెక్నికల్ వర్సిటీలైనా అగ్రికల్చరల్, హార్టికల్చర్ వెటర్నరీ యూనివర్సిటిలకు వర్తించదనీ స్పష్టం చేసిన కూడా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇటు వర్సిటీని అటూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తూ దొడ్డిదారిలో .పదవి విరమణ వయసు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారని
అన్నారు. పిజీ, పిహెచ్డి లు చేసి దాదాపు 35 నుండి 49 సంవత్సరాల వయసు పైబడిన మాకు ఉద్యోగాలు రాకుండా నోటిఫికేషన్లు వేయకుండా ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ వర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్ జరగకుండా అడ్డుకుకోవడం



అన్యాయమన్నారు. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు వర్సిటీ వీసీ జానయ్య రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం చేపట్టగా అది సక్సెస్ కావడంలో వర్సిటీ శాస్త్రవేత్తలతో పాటు విద్యార్థుల పాత్ర కూడా ఉందని మమ్మల్ని అభినందిస్తూ వ సేవలను గుర్తిస్తూ గత 14 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్టైఫండ్ ను పెంచుతూ వర్సిటీ తీసుకున్న నిర్ణయం ప్రొఫెసర్లకు నచ్చకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా టాసా అనే పేరు మీద వర్సిటీలో రాజకీయాలు చేస్తే వారికి తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందంటూ విద్యార్థులు హెచ్చరించారు. పదవి విరమణ వయసు పెంపు విషయంలో వారి పంతాను మార్చుకోని తమకు పాఠాలు చెప్పాలని అన్నారు. లేని పక్షంలో అగ్రికల్చరల్, హార్టికల్చర్ వెటర్నరీ మూడు వర్సిటీల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు రాజ్ కుమార్, కవి రాజు, శంకర్ నాయక్, లోకేష్, శ్రావణి, నవ్య, ప్రసాద్, మునీర్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు

### యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్.

### కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి.

**అక్షర విజేత కూసుమంచి :** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన



స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారిని నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనహిత మార్నింగ్ వాక్ విత్ ఎమ్మెల్యే



### మారనున్న పల్లెల రాత..

### ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**అక్షరవిజేత. దేవరకొండ :** డిండి గుండ్లపల్లి మండల జనహిత



మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమంలో భాగంగా వివిధ కాలనీలో ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులతో కలిసి పర్యటించి, గ్రామ ప్రజలకు నేరుగా కలిసి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోవడం, తక్షణ పరిష్కారం చూపడమే లక్ష్యంగా జనహిత ఎమ్మెల్యే మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందించడం, ప్రజాక్షేత్రంలోకి అధికారులను తీసుకువెళ్లడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు పేద ప్రజలకు అండగా, ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లతో పేద ఇంటి కల సహకారం అయింది అని హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు. డిండి మండల కేంద్రంలోని దర్గా వీధిలో నూతనంగా 13లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, అన్ని విభాగాల అధికారులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు గ్రామాల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిందని జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, శుక్రవారం మధ్యాహ్నం వరకు గోదావరి ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని ఆయన వివరించారు. ఐదు మండలాలలోని గ్రామాల ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టరాదని అన్నారు. జిల్లాలో పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్న కారణంగా వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహక రించాలని కోరారు. వరద బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాకాలం, వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయ మైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# మోదుగు ఆకులతో 7అడుగుల గణపతి అద్భుతం

### తయారుచేసిన దయాకర్ ను సన్మానించిన రామకోటి సంస్థ

### భక్తికళ అమోఘమని కొనియాడిన రామకోటి రామరాజు

### ప్రకృతి పర్యావరణం కోసం గొప్ప ఆలోచన అభినందనీయం



**అక్షర విజేత గజ్వేల్:** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షనే లక్ష్యంగా గత 21 సంవత్సరాల నుండి మట్టి గణపతులను పంపిణి చేసిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ మరో అడుగు ముందుకేసి కళత్మాకతో తీర్చి దిద్దిన వారిని కూడా సన్మానించి ప్రోత్సాహిస్తుంది. అందులో భాగంగా వర్గల్ మండలానికి చెందిన దయాకర్ అనే కాలేజీ యువకుడు మోదుగు ఆకులను ఉపయోగించి 7 అడుగుల భారీ గణపతిని అద్భుతంగా తయారుచేసిన సందర్భంగా శుక్రవారం రోజు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సందర్శించి దయాకర్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిలో ఉన్న ప్రతి దాన్ని ఉపయోగించి వినాయకుణ్ణి తయారు చేసుకొని పూజించుకోవచ్చని వర్గల్ కు చెందిన అయ్యగల్ల వెంకటేష్, రాములమ్మ దంపతుల కుమారుడు దయాకర్ నిరూపించారు. మోదుగు ఆకులను ఉపయోగించి 3రోజులు శ్రమించి 7అడుగుల భారీ గణపతిని అద్భుతంగా రూపొందించి నేటి యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రతి సంవత్సరం వినూతనంగా తయారు చేయడం దయాకర్ కళ ఓ ప్రత్యేకత అన్నారు. పిఓపి గణపతుల వల్ల చాలా ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి కళాత్మక గణపతి గాని, మట్టి గణపతిని గాని ప్రతిష్టించినట్టయితే ఏ జీవరాసికి నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ పాండు, బుడిగే నాగరాజు, వెంకటేష్, స్వామి, కనకయ్య, బద్రి, సామాజిక కార్యకర్త సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలంలో రోడ్ల రహదారులు- చెరువులు- కుంటలు డ్యామేజ్ ల పరిస్థితులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అక్షరవిజేత,పాపన్నపేట :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు వరదల వల్ల నష్టపోయిన పాపన్నపేట మండల పరిధిలోని రహదారులను పంట పొలాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాపన్నపేట మండలం పరిషత్ మాజీ అధ్యక్షురాలు పుల్లన్నగారి చందన ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్ ల ఆధ్వర్యంలో పరిశీలించారు. నార్సింగి- పెద్దశంకరంపెట దారిలో ఆర్కెల వద్ద భారీ ప్రధాన కల్వర్టు ధ్వంసం జరిగింది మెదక్ జిల్లా డిస్ట్రిక్ట్ అడిషనల్ కలెక్టర్ నగేష్ సంఘటన చేరుకొని తక్షణ మరమ్మతు చర్యల కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఎం కె ఆర్ కాలేజీలో తెలుగు భాష దినోత్సవం వేడుకలు





**అక్షరవిజేత. దేవరకొండ :** మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దేవరకొండలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతినీ పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా రమావత్ రవి మాట్లాడుతూ ఇతర భాషా జ్ఞానాన్ని పొంది అభివృద్ధి వైపు వెళ్లిన మాతృభాష అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తెలుగు శాఖ అధ్యక్షులు జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య, ఆంగ్ల అధ్యాపకులు ఎం.ప్రభాకర్, వి.యాదయ్య, తెలుగు అధ్యాపకులు ఎ.శ్రీను తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్, బి,రాకేశ్ సేవలు అభినందనీయం





**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోనీ బసవేశ్వర హాస్పిటల్ లో డాక్టర్, బి,రాకేష్ సేవలను పలువురు అభినందించారు. ఎంతోమంది వివిధ రకాల రోగులకు వైద్యం చేసే గొప్ప వైద్యుడుగా మారుమూల ల గ్రామాలలో పేరు చాటుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా నావాల్గా గ్రామానికి చెందిన ఈడిగి లక్ష్మి నరసింహులు గౌడ్ వారి కుటుంబ సభ్యులు డాక్టర్, బి,రాకేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. తాండూర్ నియోజకవర్గం లోనీ మారుమూల గ్రామాల నుండి వచ్చే వివిధ రకాల రోగులకు వైద్యం అందించడంలో అందరి మన్ననలను చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఈడిగి లక్ష్మి నరసింహులు దంపతులు డాక్టర్, బి,రాకేష్ ను సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు!

## నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి.!!



**అక్షర విజేత ,శివంపేట :** నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని శివంపేట మండలం అంగన్వాడీ టీచర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమా భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రతి అంగన్వాడి కేంద్ర పరిసర ప్రాంతం కూడా శుభ్రంగా పెట్టుకోవాలని ప్రతిరోజు శుభ్రమైన నీటితో శుభ్రమైన వంటపాత్రలలో వంట చేయాలనితెలియపరిచారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల సూపర్వైజర్లు వసుమతి సంతోష పాల్గొన్నారు. మరియు అంగన్వాడిటీచర్లు పాల్గొన్నారు.

# ఖిలా వరంగల్ తహశీల్దార్ ఇంట్లో ఏసిబి రైడ్..



**అక్షర విజేత వరంగల్ ప్రతినిధి :** ఖిలా వరంగల్ తహశీల్దార్ బండి నాగేశ్వర్ రావు ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ప్రశాంత్ నగర్లోని ఇంటిపై వరంగల్ ఎసీబీ అధికారులు శుక్రవారం ఉదయం నుంచి సోదాలు జరుపుతున్నారు. నాగేశ్వర్ రావు సొంత జిల్లా ఖమ్మంలో సైతం సోదాలు జరుపుతున్నారు. నాగేశ్వర్ రావు ఇంతకుముందు హసన్పర్తి, కాజీపేట మండల్లాలో పనిచేసిన సమయంలోనూ అయనపై ఆరోపణలున్నాయి అని పలువురు ఉన్నత అధికారులు అనుకుంటున్నారు

# తెలుగు భాష - సాంస్కృతుల శ్వాసలి

**అక్షర విజేత గజ్వేల్ :**



**పల్లవి:**

తెలుగు భాషయన్న తేటతెల్లమే
తెలుగు పదములన్న చెరుకు రసమే
తెలుగు భాష మిన్న తేజమేమున్నది
తెలుగు పరవళ్ళకు అడ్డు ఏమున్నది

**చరణం:**

యాసలెన్ని ఉన్న కమ్మదనమే
ఇరుపు లెన్ని ఉన్న సొగసు దనమే
పలుకు బళ్ళ తోడ పరవశించెను
సామేతల కూడి సోద్యమే ఇచ్చేను
హృదయాల కలిపేటి హృద్యభాష
దూరాల చెరిపేటి రమ్య ఘోష
కృష్ణ, గోదారుల మేళమే తెలుగు
దాశరథి, సినారె రవళులే ఆంధ్రము
కనుసన్నలు తాను కాటుకల రాసేను
హావభావాలను కుసుమంగ విరిసేను
కన్నీటి ఆర్ధతను తూకమేయు వెలుగు
పౌరుషాల పొంగు రౌద్రమే తెలుగు
సాహిత్య శోధనకు అందినది తెలుగు
విజ్ఞాన ఘంటికలు పారునది అలుగు
పాట పరవశాన అందియలు మ్రోగింది
పద్య సేద్యములో తేనియలు పారింది

(తేది: 29-08-2025 తెలుగు భాష దినము)
రచన,ఆర్ధకవి,వాగ్గేయకారుడు: శ్రీ తాటి కిషన్

# నగరంలో అంగరంగ వైభవంగా గణపతి పూజలు

## కొడపాక మోహన్, గోపీచంద్ ఆధ్వర్యంలో పూజలు..





**అక్షర విజేత మేడ్చల్ జిల్లా :** కీసర మండలం దమ్మైగూడ మున్సిపాలిటీ పరిధిలోని సాయి సిద్ధార్థ కాలనీలో గల వినాయక చవితి వేడుకలో భాగంగా ఘన గణపతి పూజలో పాల్గొన్న కొడపాక మోహన్, గోప్ చందు మరియు దొరబాబు అనిల్ పంతులు ప్రదీప్ మరియు గణేష్ భక్తులు మరియు కార్మిక సంబంధించిన కాలనీవాసులు తదితరులు పాల్గొని పాల్గొని గణపతి సేవలో నిమజ్జలు అయ్యారు.

# సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన

## అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## సర్వాయి పాపన్న ఆయన అడుగు జాడల్లో నడవాలి

## ననాజ్ పూర్ గ్రామంలో పాపన్న విగ్రహావిష్కరణలో

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** సర్వాయి పాపన్న గౌడ్'నేటి తరానికి స్ఫూర్తి దాయకమని ఆయన అడుగు జాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.శంషాబాద్ మండల ననాజ్ పూర్ గ్రామంలో గౌడసంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బహుజన విప్లవ వీరుడు గోల్కొండ సింహం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను,స్థానిక జమిందారులు, జాగీర్ దారులు,దేశ్ ముఖ్‌లు,భూ స్వాముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీకరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని,గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడన్నారు. అనగారిన వర్గాలు బహుజనల ఐక్యత కోసం పోరాడిన పాపన్న గౌడ్ అని కొనియాడారు.మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, శంషాబాద్ మండల గౌడ సంఘం ననాజ్ పూర్ గ్రామ గౌడ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత







**అక్షర విజేత, కమలాపూర్:** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు వినియోగించాల్సిన ఇసుకను అక్రమంగా జమ్మికుంట మండలం కల్లుపల్లె గ్రామం నుండి మానేరు వాగు ఇసుకను హుజురాబాద్ నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇసుక లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వినియోగించాల్సిన ఇసుక అక్రమ మార్గంలో కమలాపూర్ మండలం మీదుగా అతి భారీ ధరలకు హనుమకొండ పట్టణ ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తుండగా కమలాపూర్ మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమకొండకు తరలిస్తున్నటువంటి ఐదు ఇసుక ట్రాక్టర్లను కమలాపూర్ వద్ద పట్టుకోగా మరొక ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో తప్పించుకుని హన్మకొండ వైపు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు ఒకవైపు కలెక్టర్ ప్రభుత్వ పెద్దలు మంత్రులు ఇందిరమ్మ ఇళ్లను వేగంగా నిర్మాణం చేపట్టాలని చెబుతుంటే మరోవైపు ఇసుక ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇవ్వకుండా అధిక ధరలకు హనుమకొండకు తరలిస్తుంటే నిర్మాణాలు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి ఇకనైనా స్థానికంగా ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను కేటాయించి ఇందిరమ్మ ఇల్లు త్వరగా నిర్మాణం అయ్యేందుకు సహకరించాలని కోరారు పోలీస్ డిపార్ట్మెంట్ నిర్లక్ష్య మూలంగానే కమలాపూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అందకపోగా హనుమకొండ వరంగల్ వంటి నగరాలకు అధిక మొత్తంలో అధిక ధరకు అమ్మేందుకు ఆస్కారం కలుగుతుందని పోలీస్ డిపార్ట్మెంట్ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని కేసులు నమోదు చేసినట్లయితే స్థానిక ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఇసుక దొరికేది అని తద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంవేగవంతం అయ్యేదని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు అయితే ఈ విషయమై ఇసుక ట్రాక్టర్ల ఓనర్లను మరియు డ్రైవర్లను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక సరఫరా చేయాలని కోరగా ట్రాక్టర్ల యజమానులు నిరాకరించి ఒక్కో ట్రాక్టర్ కు నెలకు 5000 రూపాయలు అధికారులకు ఇస్తున్నామ నీ అందువల్ల తక్కువ ధరకు సరఫరా చేయలేమని తెగేసి చెప్తున్నారు దీనితో స్థానిక ప్రజలు రోడ్లపైకి వచ్చి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోగా ట్రాక్టర్ల యజమానులు కర్రలతో కొట్టడానికి వస్తు ఇంకా ట్రాక్టర్లను అడ్డుకున్న ప్రజలపైకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు స్థానిక ప్రజలు పట్టుకున్న ట్రాక్టర్లను కూడా పోలీసులు వచ్చిన తర్వాత వదిలివేసిన సంఘటన ఇవ్వాలా కమలాపూర్ లో జరిగింది ట్రాక్టర్ తప్పించుకున్న తర్వాత ట్రాక్టర్ యజమాని స్థానిక ప్రజలను చంపుతానని బెదిరిస్తున్న సాక్షాలు కూడా ఉన్నాయి ఇంత జరుగుతున్న పరిస్థితిని చూసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇసుక దొరకక లబోదిబోమని మొత్తుకుంటున్నారు దీనిపై స్థానిక పోలీసులు ఎట్లాంటి చర్యలు తీసుకుంటారు అని కమలాపూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు...

# 234 లక్షల రూపాయలతో జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు







## ప్రతి మహిళా మహిళా సంఘాల్లో చేరాలి.

## ప్రతి మహిళకు అన్నగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

**అక్షర విజేత ములుగు ప్రతినిధి:** గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా 234 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల పనులు, గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులు చేపట్టడం జరుగు తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు, 33/11 విద్యుత్ ఉపకేంద్రం, ఇంచర్ల గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవన ప్రారంభోత్సవం, వెంకటాపూర్ మండలం జవహర్ గ్రామం లోని మాడల్ పాఠశాలలో 4.5 లక్షల రూపాయలతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణ పనులు, 12 లక్షల రూపాయలతో చేపట్టనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులను, గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో 45 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులు, దుంపిల్ల గూడెం గ్రామంలో 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన, పస్రా గ్రామం లో 55 లక్షల నిధుల తో నిర్మించిన అంతర్గత %జజ% రోడ్లు, కాలువలను, పస్రా గ్రామం లో ఓల్డ్ బోర్డ్రాయ్ నుండి ముత్యాలమ్మ ఆలయం వరకు 20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ను ప్రారంభోత్సవం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ లతో కలిసి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ చెక్ డ్యాముల నిర్మాణ పనులతో నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తద్వారా పశువులకు మీరు లభ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లోని మహిళలందరూ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అన్నగా నిలుస్తూ 60 సంవత్సరాలు దాటిన మహిళలు సైతం సంఘాలలో చేరడానికి అవకాశం కల్పించాలని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకున్న మహిళ గ్రూపుల అందరికీ ప్రభుత్వం వడ్డీ రుణాలను చెల్లించిందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు చేసుకుంటున్న నిరుపేదలకు స్త్రీ శక్తి ద్వారా లక్ష రూపాయల రుణాలు ఇవ్వడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని వివరించారు. మహిళా సంఘాలలో సభ్యురాలు అయిన మహిళ ప్రమాదవ శాత్తు మృతి చెందితే ఆమె కుటుంబానికి 2 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందజేస్తున్నదని, మహిళా సంఘాల సభ్యురాళ్లకు ప్రభుత్వం ప్రత్యేకంగా చీరలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశల వారీగా అభివృద్ధి కార్య క్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతు న్నాయని తెలిపారు. ఈ సంధర్భముగా చేయూత పెన్షన్ల పంపిణీ పోస్టల్ ద్వారా చేయుటకు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ యాప్ తీసుకరావడం జరిగిందని, మండలాలకు సంబంధించిన గ్రామ పంచాయితీలలో పోస్టల్ ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ జరుపుటకు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ల కి సాంసంగ్ ఆండ్రాయిడ్ మొబైల్స్ మంత్రి సీతక్క పంపిణీ చేశారు. పెన్షన్ దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పెన్షన్లను సకాలంలో పంపిణీ చేయాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీల నేతల సమావేశం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష పార్టీల నేతల సమావేశం శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి, నిట్టు జగదీష్, బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెలమోని రవీందర్ మల్లారెడ్డి, సిపియం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, సామేలు, సిపిఐ జిల్లా కోశాధికారి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు' రైన్ కోట్లు' పంపిణి

## యర్రాగోపి కార్పొరేటర్





**అక్షర విజేత ఖమ్మం:** స్థానిక 31 డివిజన్లో ఈరోజు ఉదయం డివిజన్ సిపిఎం పార్టీ కార్పొరేటర్ యర్రా గోపి ఆధ్వర్యంలో భారీగా వర్షాలు కురుస్తున్న కారణంగా డివిజన్ మున్సిపల్ కార్మికులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ఉండటానికి వర్షానికి జలుబు జ్వరాలు రాకుండా వర్షంలో తడవకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఈరోజు ఉదయం డివిజన్లోని మున్సిపల్ కార్మికులందరికీ రైన్ కోట్లు పంచడం జరిగినది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ డివిజన్ శుభ్రంగా ఉంచే కార్మికులలు ఆరోగ్యంగా ఉండాలని వర్షాలకి ఎలాంటి అనారోగ్యానికి గురి కాకుండా ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది 31వ డివిజన్లో వర్షాలకు స్థానికంగా ఎలాంటి ఇబ్బంది వచ్చినా సిపిఎం పార్టీ కార్పొరేటర్ గా యర్రా గోపి మరియు సిపిఎం పార్టీ కార్యకర్తలు ఎప్పుడు ముందు ఉంటారని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ మున్సిపల్ కార్మికులు జవాన్ మరియు స్థానిక సిపిఎం పార్టీ నాయకులు యర్రా రంజిత్ యర్రా మల్లికార్జున్ పటాన్ మస్తాన్ ఆవుల శ్రీను దేవి శెట్టి నాగేశ్వరరావు రావుల శ్రీను దరావత్ శీను తదితరులు పాల్గొన్నారు 31 వ డివిజన్ సిపిఎం పార్టీ కార్పొరేటర్ యర్రా గోపి.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..

## మహిళా సాధికారత పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో అప్పుడు, ఇప్పుడు ఎప్పుడైనా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుశుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారులిబి 35 మంది సీఎంర్ఫ్ లబ్ధిదారులకు రూ.7,64, 500.కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు 35 మంది కి రూ 100116 చొప్పున మొత్తం రూ. 3,80,4408 సంబంధించి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లలో మహిళల భాగస్వామ్యం, విద్యార్థులకు పాఠశాల దుస్తుల తయారీ, వడ్డీ లేని రుణాలు, మహిళల భాగస్వామ్యంతోనే డీజిల్ బంకులు, రైస్ మిల్లులు లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు.మహిళలకు 2500 భృతి, పింఛన్లు, అమలు చేసేది ఉందన్నారులిబి గత పదిలలో బి ఆర్ ఎస్ పార్టీ చేసిన మితిమీరిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఇన్ని పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారులిబి దాంతో మిగిలిన పథకాల అమలుకు కొంత లేట్ అవుతుంది అయినా త్వరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.మరో వారం రోజుల్లో పాఠశాలలకు, వసతి గృహాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణాలకు కావలసిన అనుమతులు జారీ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.పెద్దమందడి మండలానికి మార్కెట్ గోదాములు పెద్దమందడి, వనపర్తి రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు.ఇసుక కావలసిన లబ్ధిదారులు అధికారులకు ముందస్తు సమాచారం అందించి సమకూర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారులిబి కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, గట్టు యాదవ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, టైలర్ రవి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండలం లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల పరిధిలోగల అంబాల,గూడూరు గ్రామలలో అనారోగ్యా కారణంగా బాధపడుతు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అవునూరి చంద్రమౌళి కి 56000 రూపాయల చెక్కు,బోయిని సురేష్ కి 27000 రూపాయలు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్సీబల్మూర్ వెంకట్ కు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ దేశినీ అయిలయ్యగౌడ్,ఎన్ ఎస్ యు ఐ హుజూరాబాద్ ప్రెసిడెంట్ హనుమాన్ ప్రసాద్,కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుమ్మరి ప్రశాంత్,అంబాల గ్రామ శాఖ అధ్యక్షుడు అంకతి వెంకటేశ్వర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల సాగర్ ,బోయిని శ్రీనివాస్,వరికోలు వెంకట్రాజం , కుమ్మరి నాగరాజు , బుడిగ రాజు గౌడ్ , కుక్కల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు





# ప్రజలతో కలిసి గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న ముద్దం నర్సింహా యాదవ్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో ని పలు కాలనీలు, బస్తఅందుకుంటున్న వినాయకులకు స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఓల్డ్ బోయిన్పల్లి అంజయ్య నగర్ సుబ్బారెడ్డి బిల్డింగ్ మెయిన్ రోడ్, మాల బస్తి,ఎస్సీ బస్తీ,యాదవ్ బస్తి, శ్రీ సాయి ఎంక్లేవ్, హెచ్ఏఎల్ పార్క్ ఆటో యూనియన్, యాదిరెడ్డి కాలనీ, గంగపుత్ర కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, మట్టి వడ్డెర బస్తి, లైన్స్మెన్ కాలనీ మెయిన్ రోడ్డులోని మండపాల్లో కొలువుతీరిన ఏక దంత స్వామిని ముద్దం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడించారు.వేడుకల్లో భాగంగా ఓ ఎం ఎస్ శివ పుట్టినరోజు సందర్భంగా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోపాటు మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి,పిట్ల రాజు, కుమ్మరి బాలరాజ్, మక్కల సత్యనారాయణ, చందు యాదవ్, నాగేష్, శ్రీనివాస్ రెడ్డి,రాజు గౌడ్, కుమ్మరి దేవేందర్, వెంకటేష్, శ్యామ్, మోహన్, ముని తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణనాథునితో.....ఆదర్శంగా నిలుస్తున్న









ఆదర్శ తులసి నగర్

పూజలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి దంపతులు

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ పట్టణంలోని ఆదర్శ తులసి నగర్ కాలనీలో గత 14 సంవత్సరాల నుండి మట్టి గణపతిని ఏర్పాటు. చేస్తూ కాలనీ ఆదర్శంగా నిలుస్తుంది. ఈ సంవత్సరం వినాయక చవితిని పురస్కరించుకొని ఆదర్శ తులసి నగర్ లోని హిందువుల ఐక్యత కోసం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయం పక్కన దాతల సహకారాలతో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆదర్శ తులసి నగర్ లో అందరూ ప్రభుత్వ ఉపాధ్యాయులతో, పాటు ప్రభుత్వ అధికారులు, వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు ఉండడంతో ఇక్కడ అంతా మట్టి వినాయకుని తో పూజలు నిర్వహిస్తూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తారు. ముఖ్యంగా నేటి సమాజంలో జరుగుతున్న వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాలనీలో ఉన్న గణపతి అందరికీ ఆదర్శంగా నిలవడం పలువురు ప్రశంసలు పొందుతుంది.

# మారిషస్‌లో తె(వె)లుగు




తెలుగువాళ్లు ఇద్దరు కలిస్తే తెలుగులో తప్ప, ఇతర భాషల్లోనే మాట్లాడతారనేది ప్రచారంలో ఉంది. అలాంటిది దేశం కాని దేశంలో తెలుగును మరుగున పడనీయకుండా కాపాడుకోవడం గొప్ప విషయమే మరి. భారత్ నుంచి బతుకుదెరువు కోసం మారిషస్‌కు వెళ్లిన వ్యవసాయ కూలీలు దాదాపు 190 ఏండ్లుగా భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. తెలుగు భాషను నేర్చుకోవడంలో, పరిరక్షించుకోవడంలో, మారిషస్‌లో స్థిరపడిన తెలుగువారికి నాటి నుంచి నేటి వరకు ధర్మపురి నరసింహా శతకం ప్రధాన పాత్ర వహించడం విశేషం. మారిషస్ ఆఫ్రికా ఆగ్నేయ తీర సమీపాన బహుళ సంప్రదాయాలు, మతాలు, సంస్కృతులు, భాషలకు చెందిన ప్రజలున్నారు. ఈ ద్వీప దేశ ప్రభు త్వం వెస్ట్ మినిస్టర్ పార్లమెంటరీ సిస్టం విధానంలో రూపొందింది. మారిషస్ పాలన, ఆర్థికం, రాజకీయ స్వాతంత్ర్యాలు అత్యున్నత స్థాయిలో ఉన్నట్టు వర్గీకరించబడింది. ప్రపంచవ్యాప్తంగా స్థిరపడ్డ తెలుగు వాళ్లలో మారిషస్‌లో ఉన్నవారిది ప్రత్యేక స్థానం. అక్కడున్న 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లుంటారు. వారంతా 1835లో బానిసత్వ నిర్మూలన నిర్ణయం జరిగాక మారిషస్‌కు వెళ్లినవారే. అక్కడకు వెళ్లి స్థిరపడిన వారంతా స్థానిక మారిషియన్ క్రియోల్‌ని మాతృభాషగా చేసుకున్నారు. వారిలో తెలుగువారూ ఉన్నారు. తమ పూర్వీకుల భాష తెలుగును సొంత భాష అని, క్రియోల్ తమ మాతృ భాష అని చెప్పుకోవడం వారి ప్రత్యేకత. వారు ఇళ్లలో కూడా క్రియోల్ భాషలోనే మాట్లాడుకుంటారు. అయినా వారికి తెలుగు మీద ఆసక్తి, అభిమానం ఉన్నాయి. 1835 నుంచి మారిషస్‌లో స్థిరపడిన మొదటితరం వారిలో నిరక్షరాస్యులు అధికంగా ఉన్నా, అందులోని చదువుకున్నవారు, తమ పిల్లలకు ఇసుకపై తెలుగు అక్షరాలు దిద్దించి, నేర్పించడం ప్రారంభించారు. తర్వాత బీచ్‌లలో ఇసుక తిన్నెలపై, (తాటి ఆకుల) తాళపత్రాలపై అక్షరాలను నేర్పించారు. అక్షరాలు గుణితం రాయడం వచ్చినా, ఉచ్చారణ విషయంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. వాక్య నిర్మాణం రాని, వ్యాకరణం అంతగా తెలియని, విషయ పరిజ్ఞానం అంతగా లేని స్థితిలో, మౌఖిక బోధన ద్వారా పిల్లలకు భాషపై అవగాహన కల్పించే కృషి సల్పారు. ఈ క్రమంలో ధర్మపురి నివాసి శేషప్ప కవి రాసిన నరసింహా శతకం ప్రధాన పాత్ర పోషించింది. ఆపాటికే తెలుగువారి స్వస్థలాల్లోనే గాక, ఇతర ప్రాంతాల్లోనూ మాధ్యమం ఏదైనా, తెలుగు విద్యార్థుల కోసం నరసింహా శతకం పాఠ్యాంశంగా ఉండేది. బ్రిటిష్, నైజాం పాలకుల హయాంలోనూ నరసింహా శతకం పద్యాలు అధ్యయన అంశాలుగా చేర్చబడి, కంఠస్థంగా ఉండేవి. సులభతరమైన భాష, ఆసక్తి కలిగించే విషయాలున్న నరసింహా శతకం పద్యాలను వీధి బళ్లల్లో కంఠస్తం చేయించేవారు. తద్వారా పిల్లలకు ఉచ్ఛారణలపై సాధికారికత కల్పించేవారు. అదే పద్ధతిని అనుసరించి మారిషస్‌లోనూ పిల్లలకు కంఠస్తం చేయించేవారు. అక్కడి కొత్త తరం చాలా ఆసక్తిగా తెలుగు నేర్చుకుంటున్నది. ఒకటో తరగతి నుంచి యూనివర్సిటీ వరకూ తెలుగు నేర్చుకునే అవకాశం ఉంది. అక్కడి వారు తెలుగు సినిమాలు చూస్తుంటారు. మారిషస్ అధికారిక టీవీ ఛానల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి ఛానల్ మారిషస్‌లో ప్రసారమవుతుంది. ఇక తెలుగు వారికోసం చాలా సంస్థలు ఉన్నాయి. ఆ సంస్థల ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. భాషే కాదు, సంస్కృతిపై కూడా వారికి ప్రేమ ఉంది. కూచిపూడికి మారిషస్‌లో ఆదరణ ఎక్కువే. ఆ దేశంలో ప్రభుత్వం తెలుగు నేర్చుకోవడానికి ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలు ఉన్నాయి. మారిషస్ యూనివర్సిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులు ఉన్నాయి. అంతేకాకుండా, మారిషస్ తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక కళా నిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి.

# బీట్ రూట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత మోతాదులో తాగాలి..? ఏ సమయంలో తాగితే మంచిది..?



బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బీట్‌రూట్‌ను నేరుగా తినడం ఇష్టం లేకపోతే దాన్ని జ్యూస్‌గా చేసుకుని రోజూ తాగవచ్చు. రోజూ కనీసం 100 ఎంఎల్ మోతాదులో బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చాలు, అనేక లాభాలు కలుగుతాయి. బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధుల నుంచి బయట పడతారు.

**గుండె ఆరోగ్యానికి..**

బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి నైట్రేట్స్ లభించి మన శరీరంలో అవి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బీట్ రూట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే నైట్రేట్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి మన శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారికి, వ్యాయామం చేసే వారికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరానికి మళ్లీ చురుకుదనం వస్తుంది. మళ్లీ ఎలాంటి అలసట లేకుండా పని చేయగలుగుతారు.

**షుగర్ సమస్యకు..**

బీట్ రూట్‌లో బీటాలెయిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ జ్యూస్‌ను తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. బీట్ రూట్‌లో అధికంగా ఉండే బీటాలెయిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు.

# 2010 మత్తు నెత్రజపం 10 ఎంజీ మాత్రలను సీజ్

కర్ణాటకాలో కొనుగోలు చేసి హైదరాబాద్ లో విక్రయించేందుకు తీసుకువచ్చిన వ్యక్తి

అబ్కారి శాఖ అధికారులు మీడియాకు వెల్లడించారు.



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి ఉప్పర్ పల్లి వద్ద శంషాబాద్ అబ్కారి శాఖ అధికారులు నిషేధిత మత్తు మాత్రలు కలిగిన వ్యక్తిని శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు.దీనికి సంబంధించిన పూర్తి వివరాలను అబ్కారి శాఖ అధికారులు మీడియాకు వెల్లడించారు. కర్ణాటకాలో కొనుగోలు చేసి హైదరాబాద్ లో విక్రయించేందుకు తీసుకువచ్చిన 2010 మత్తు నెత్రజపం 10 ఎంజీ మాత్రలను సీజ్ చేసి హైదరాబాద్ మల్లెపల్లి ప్రాంతానికి చెందిన నాదే బిర్జు (37)అనే నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఎన్డిపిఎస్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. నాగరాజు అనే మరో నిందితుడిని ఇందులో ఏ 2 గా చేర్చడం జరిగింది. మత్తుకు బానిసలుగా మారి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించిన అబ్కారి అధికారులు.

# ఉప్పొంగుతున్న వరద.. జలదిగ్భంధంలోనే ఏడుపాయల వన దుర్గమ్మ

ఎల్లాపూర్ బ్రిడ్జి - భారాఖాన రోడ్డులు క్లియర్

మండలంలో 2450 ఎకరాల్లో పంటలు నష్టం కూలిన ఇళ్లు 29



**అక్షరవిజేత,పావన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో వీడని వానలతో.. మంజీర జోరు తగ్గలేదు. మనపురం ఆనకట్ట నుండి శుక్రవారం 59,800 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుంది. దీంతో ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం జల దిగ్బంధంలో కొనసాగుతుంది. 16 రోజులుగా అమ్మవారి ఆలయం భక్తులు వెళ్లడానికి అనుకూలంగా లేక పోవడంతో, రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పూజలు చేస్తున్నారు. గత 4 రోజులగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని 2450 ఎకరాల వరి వంట నీట మునిగింది. 2935 రైతులు పంటలను కోల్పోయారు. అలాగే మండలంలో 29 ఇళ్ళు కూలిపోయాయి. ఎల్లాపూర్ బ్రిడ్జిపై, భారఖానల వద్ద మంజీర నీటి ప్రవాహం తగ్గడంతో, ముందుకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించారు. పాపన్నపేట మండలంలో నష్టపోయిన పంటపొలాలను తహసీల్దార్, వ్యవసాయ ఆదికారి తదితరులు పరిశీలించారు.

# ‘హృదయ ఘోష’

తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు



**అక్షర విజేత ఖమ్మం:-**

మనో వేదనతో మరుగవుతున్న
తెలుగు భాష హృదయ ఘోష
ఉచ్చారణ, ధారణ లోపం
డెబ్భై రెండు వేల
నాడీ కణాలు నిస్తేజం
అన్య భాషల అభ్యాస మోజు
అమ్మ భాష నిర్లక్ష్యపు నీడలో భవిష్యత్తు
గురజాడ అడుగుజాడలు మాయం
జాషువా సాహిత్యానికి గాయం
శ్రీ శ్రీ మహా ప్రస్థానం ఆస్థానం
నేటి యువతరంలో అస్తిత్వం
తెలుగు అక్షర సుమాల సుగంధం
నల్ల బల్ల హద్దులు దాటదు
వినేవాడి చెవులను సోకదు
మనసును చేరదు
జీతాలకు తప్ప జీవితాలను
మార్చలేని భాషా బోధనం
ఉత్తేజం ఉత్సహం కానరాని తెలుగు దనం
దేశ భాషలందు తెలుగు లెస్స
అన్న రాయలు వారు తిరిగి రారు
ఆంధ్ర తెలంగాణా రాయల సీమ
ఎవరు కలిసి రారు...
తెలుగు తల్లి పూర్వ వైభవం
తిరిగి వచ్చేదెప్పుడో, తెచ్చేదెవరో
ఇది ఒక తెలుగు భాషాభిమాని
హృదయ ఘోష...

# హస్తం-బీజేపీ.. పటేల్ పంచాయితీ



స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను సొంతం చేసుకోవడానికి బీజేపీ ఆరాటపడుతున్నది. ఆ దేశభక్తునికి మతం మకిలి అంటించే ప్రయత్నం చేస్తున్నది. ఇంతకాలం తనకేమీ పట్టనట్టు వ్యవహరించిన కాంగ్రెస్.. పటేల్ తమవాడేనని కొత్త రాగం ఎత్తుకుంది. పటేల్ స్ఫూర్తితో మతతత్వంపై పోరాటం చేస్తామని ఇటీవల అహ్మదాబాద్‌లో జరిగిన పార్టీ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ ప్రకటించింది. దేశం కోసం సర్వస్వం త్యాగం చేసి పోరాడిన వీరులను, వారి విజయాలను స్ఫూర్తిదాయక చరిత్ర నుంచి అపహరించి తమ ఖాతాల్లో వేసుకోవడానికి పథకం ప్రకారం ఈ రెండు ప్రధాన జాతీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. అందరివాడైన గాంధీజీని తమవాడేనని చెప్పుకొంటూ చెలామణి అవుతున్న కాంగ్రెస్ దారిలో స్వాతంత్ర్య ఉద్యమంలో ఏ పాత్రలేని బీజేపీ అమరులైన స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్కొక్కరిని తన వైపు లాక్కుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చే వరకు పోరాడిన వీరులంతా ఈనాటి కాంగ్రెస్, బీజేపీలకు ఏ మాత్రం సంబంధం లేని వాళ్లు. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ యథాతథంగా లేదు. ఎన్ని ముక్కలైందో ఆ పార్టీ వారికే తెలియదు. ఇవాళ కనిపిస్తున్న కాంగ్రెస్ అందులో ఓ ముక్క. ఇక బీజేపీ 1951లో భారతీయ జన్ సంఘ్ (దీపం గుర్తు) ప్రారంభమై, 1977లో జనతా పార్టీలో విలీనమై, తిరిగి 1980లో భారతీయ జనతా పార్టీగా అవతరించింది. స్వాతంత్ర్యం సిద్ధించే నాటికి, పటేల్ గతించిన 1950 నాటికి ఆ పార్టీ పుట్టనే లేదు. స్వాతంత్ర్యానికి ముందు కాంగ్రెస్ ఒక పార్టీ కాదు. ఒక విశాల ఐక్య వేదిక. కాంగ్రెస్ అంటేనే సభ లేదా సమావేశమని అర్థం. అందులో అందరూ ఉన్నారు. అందుకే స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్‌ను రద్దు చేయమని గాంధీజీ అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రావడంతోనే కాంగ్రెస్ చిరస్మరణీయ పాత్ర ముగిసింది. 1952 తొలి లోక్‌సభ సాధారణ ఎన్నికల నాటికి కాంగ్రెస్ అధికారం కోసం రంగంలోకి దిగిన ఫక్తు రాజకీయ పార్టీగా అవతరించింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రెండూ తమ పూర్వీకులను మరచిపోయి చాలా కాలమైంది. మాజీ ప్రధాని వాజపేయి, ఉక్కు మనిషిగా పేరు తెచ్చుకున్న లాల్ కృష్ణ అద్వాని అతిరథ మహారథులే అయినా, బీజేపీని తొలిసారిగా కేంద్రంలో అధికారంలోకి తెచ్చినవారే అయినా ప్రస్తుత కమలం నేతలు వారిని పట్టించుకోవడం మానేశారు. మోదీ-షా పూజల్లో పునీతులు అవుతున్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన స్వాతంత్ర్యోద్యమ నేతలు, త్యాగధనులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నా కేవలం ఇందిరమ్మ, రాజీవ్ నామస్మరణలోనే ఆ పార్టీకి చెందిన నేటి నేతలు తరిస్తున్నారు. చివరికి నెహ్రూను కూడా మర్చిపోయారు. బీజేపీ అంటే మోదీ- షా, కాంగ్రెస్ అంటే ఇందిరమ్మ, రాజీవ్.. ఇదీ నేటి జాతీయ రాజకీయ ముఖచిత్రం. ఈ రెండు పార్టీలకు పటేల్ ఉన్నట్టుండి ఆరాధ్యుడు అయిపోయారు. హిందుత్వ లౌకిక రాజకీయాలతో దేశం సైద్ధాంతికంగా నిలువునా చీలిపోతున్న ఈ సందర్భంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పటేల్ భుజంపై తుపాకీ పెట్టి కాల్చాలని చూస్తున్నాయి. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 559 సంస్థానాలు నయానో, భయానో దేశంలో విలీనమయ్యాయి. కశ్మీర్ సమస్య జటిలం కాగా జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలు విలీనం కాకుండా మొరాయించాయి. అప్పుడు ఉప ప్రధానిగా, హోం మంత్రిగా ఉన్న పటేల్ వరుసగా ఒక్కొక్క సంస్థానాన్ని దండోపాయంతో దారికి తెచ్చుకుని 1948 నాటికి దేశంలో విలీనం చేశారు. మరీ కొరకరాని కొయ్యగా మారిన నిజాంను లొంగదీసుకోవడానికి హైదరాబాద్ నాలుగు వైపుల నుంచి భారత సైన్యాలు దాడి చేశాయి. అది సైనిక చర్య. కానీ, పోలీస్ చర్యగా పేరు పడింది. నాటి ప్రధాని నెహ్రూకు గాని, రక్షణ మంత్రి బల్దేవ్‌సింగ్‌కు గాని ఈ విజయంలో వాటా దక్కలేదు. ప్రధాని అధ్యక్షతన క్యాబినెట్ ఆమోదం, సైన్యాలకు రక్షణ మంత్రి ఆదేశం లేకుండా సైనికచర్య సాధ్యమయ్యేదేనా? జునాగఢ్ (గుజరాత్), హైదరాబాద్ సంస్థానాల్లో పాలకులు ముస్లింలు. మెజార్టీ ప్రజలు హిందువులు. ప్రజామోదం లేని నిరంకుశ రాజ్యాధికారాలను కూలదోసిన వీరునిగా కంటే ముస్లిం పాలనను అంతమొందించిన హిందూ త్వ నాయకునిగా పటేల్‌ను స్థిరపరచడంలో గుజరాత్‌లో బీజేపీ విజయం సాధించింది. గుజరాత్‌లోని సర్దార్ సరోవర్ వద్ద ఏకంగా 182 మీటర్ల ఎత్తైన పటేల్ మహా విగ్రహాన్ని ప్రతిష్ఠించింది. ఇంతకాలం పటేల్‌ను పట్టించుకోని కాంగ్రెస్ ఇప్పుడు కండ్లు తెరిచింది. మొన్నటి అహ్మదాబాద్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో రాహుల్‌గాంధీ ప్రసంగిస్తూ పటేల్ తమవాడని చెప్పి, ఒప్పించడానికి చాలా కష్టపడ్డారు. నెహ్రూ-పటేల్ మధ్య బీజేపీ ప్రచారం చేస్తున్నట్టుగా విభేదాలు లేవని అన్యోన్యంగా ఉండేవారని చెప్పుకొచ్చారు. పటేల్‌కు తామే వారసులమని బీజేపీ చెప్పుకోవడాన్ని ఖండించారు. వాస్తవానికి పటేల్ 1947-50 మధ్యకాలంలో నెహ్రూ మంత్రివర్గంలో ఉప ప్రధాని, హోం మంత్రి. స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు. కనుక ఆయన్ను కాంగ్రెస్ ఎప్పుడో సొంతం చేసుకోవాల్సింది. కానీ, మర్చిపోయారు. విశేషమేమిటంటే నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ ప్రధానులుగా ఏలిన కాలంలో భారతరత్న పురస్కారానికి పటేల్ నోచుకోలేదు. 1975 ఆయన శత జయంతి సంవత్సరం. అప్పటి ప్రధాని ఇందిరమ్మ ఆ సందర్భంలోనైనా ప్రకటించి ఉంటే బాగుండేది. పటేల్ గతించిన నాలుగు దశాబ్దాల తర్వాత 1991లో పటేల్‌కు భారతరత్న పురస్కారం ప్రకటించి నాటి ప్రధాని పీవీ పుణ్యం కట్టుకున్నారు. 1975-77 ఎమర్జెన్సీ కాలంలో అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న దేవకాంత బారువ 'ఇండియా ఈజ్ ఇందిర, ఇందిర ఈజ్ ఇండియా' అని ఏ ముహూర్తంలో అన్నారో కానీ, తదాదిగా ఇందిరమ్మ, రాజీవ్.. నేడు సోనియమ్మ, రాహుల్. కాంగ్రెస్ అంటే ఇంతే. ఇదే అదనుగా బీజేపీ చాణక్యం ప్రదర్శించి పటేల్‌ను తన వైపు లాగేసుకుంది. కాంగ్రెస్ నేతలకు పటేల్ అవసరం చేతులు కాలాక తెలియవచ్చింది. తమపై బీజేపీ చల్లుతున్న బురద నుంచి తప్పించుకోవడానికి పటేల్ వెనుక దాక్కోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. అహ్మదాబాద్ ప్రకటన అంతరార్థం అదే. పటేల్‌ను ఎవరైనా అభిమానించవచ్చు. ఆరాధించవచ్చు. కానీ, ఒక మతానికి ప్రతినిధిగా, పరిరక్షకునిగా వక్రీకరించి చూపడం పటేల్‌ను అవమానించడమే. దురదృష్టం ఏమిటంటే.. బీజేపీ ప్రత్యక్షంగా, కాంగ్రెస్ పరోక్షంగా అదే పని చేస్తున్నాయి. వాస్తవానికి పటేల్ తన విధ్యుక్తధర్మాన్ని నిర్వర్తించారు. జునాగఢ్, హైదరాబాద్ పాలకులు ఒకవేళ హిందువులై ఉండి, విలీనానికి వ్యతిరేకించినా పటేల్ అదే పని చేసేవారు. గాంధీజీ హత్యానంతరం బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్‌నూ కేంద్ర హోం మంత్రిగా పటేల్ నిషేధించారు. అదే నిజాంను గవర్నర్ స్థాయిలో హైదరాబాద్ రాష్ట్రానికి రాజ్ ప్రముఖ్‌గా నియమించారు. వివిధ సందర్భాలలో అప్పటి ప్రధాని నెహ్రూతో పటేల్ విభేదించారు. చరిత్రను సరిగా అర్థం చేసుకోలేని రాజకీయ నాయకులు వికృత వ్యాఖ్యానాలు, విపరీత భాష్యాలు చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ సందర్భంలో ప్రసంగిస్తూ చిత్రంగా కాంగ్రెస్ పూర్వీకుల జాబితాలో భగత్ సింగ్‌ను కూడా చేర్చారు. ఇలా సమర వీరులకు, అమరవీరులకు, దేశభక్తులకు పార్టీలు, మతాలు, కులాల రంగులు పూసుకుంటూపోతుంటే భవిష్యత్తు తరాలకు ఎవరూ స్వచ్ఛంగా, సత్యంగా మిగలరేమో?

## రోజూ కొబ్బరినూనెను తీసుకుంటే ఇన్ని లాభాలు ఉన్నాయా..? ఆశ్చర్యపోతారు..!



కొబ్బరినూనెను చాలా మంది జుట్టు సంరక్షణ కోసం ఉపయోగిస్తుంటారు. కొబ్బరినూనె శిరోజాలకు ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరినూనెను రాయడం వల్ల జుట్టు మృదువుగా మారుతుంది. కాంతివంతంగా తయారవుతుంది. శిరోజాలు సహజసిద్ధమైన నిగారింపును సొంతం చేసుకుంటాయి. చుండ్రు తగ్గుతుంది. జుట్టు చివర్లు చిట్లిపోవడం నుంచి బయట పడవచ్చు. శిరోజాలకు చక్కని పోషణ లభించి ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. అయితే వాస్తవానికి కొబ్బరినూనె మనకు కేవలం శిరోజాల సంరక్షణకే కాదు, పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలకు కూడా పనిచేస్తుంది. కొన్ని ప్రాంతాల వాసులు కొబ్బరినూనెను సేవిస్తుంటారు. కొబ్బరినూనెలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కొబ్బరినూనెను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక పోషకాలను పొందవచ్చు. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

**అన్ని రకాల చర్మ సమస్యలకు..**

బాగా పండిన కొబ్బరి నుంచి నూనెను తీస్తారు. కొబ్బరికాయలు వాస్తవంగా చెప్పాలంటే పండ్ల జాతికి చెందుతాయి. కొబ్బరి నూనె చర్మాన్ని సహజసిద్ధంగా తేమగా మారుస్తుంది. మీరు రోజూ తినే ఆహారంలో ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేర్చుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. కోల్డ్ ప్రెస్డ్ విధానంలో తయారు చేసిన కొబ్బరినూనెలో పోషకాలు అధికంగా ఉంటాయి. రిఫైన్ చేయబడిన కొబ్బరినూనెను ఉపయోగించకూడదు. కొబ్బరినూనెలో యాంటీ ఆక్సిడెంట్లు, పాలిఫినాల్స్, విటమిన్ ఇ అధికంగా ఉంటాయి. ఈ నూనెలో మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. కొబ్బరినూనె యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల కొబ్బరినూనెను వాడితే అన్ని రకాల చర్మ సమస్యలు తగ్గుతాయి.

**పోషకాలు అధికం..**

శిరోజాల సంరక్షణకు కొబ్బరినూనె ఎంతో ఉపయోగపడుతుంది. కొబ్బరినూనెను వాడితే జుట్టుకు కలిగే నష్టాన్ని నివారించవచ్చు. దంతాలు, చిగుళ్ల సంరక్షణకు కూడా కొబ్బరినూనె పనిచేస్తుంది. 1 టేబుల్ స్పూన్ (11 గ్రాములు) కొబ్బరినూనె ద్వారా సుమారుగా 99 క్యాలరీల శక్తి లభిస్తుంది. 11 గ్రాములు కొవ్వు, 9.5 గ్రాముల శాచురేటెడ్ కొవ్వులు, 0.7 గ్రాముల మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు, 0.2 గ్రాముల పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. కొబ్బరినూనెలో ఉండే మీడియం చెయిన్ ఫ్యాటీ యాసిడ్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల గజ్జి, తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యలకు కొబ్బరినూనె అద్భుతంగా పనిచేస్తుంది.

# మీడియా ముసుగులో కుట్రలు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడంలో పలు రాజకీయ పార్టీల కుట్రలకు, కుతంత్రాలకు ఏ మాత్రం తీసిపోకుండా తన వంతు పాత్ర పోషించింది ఓ వర్గం మీడియా. తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపించడం మొదలుకొని ఉద్యమాన్ని తప్పుబట్టే ప్రశ్నలు రాసిచ్చి అడిగించడం దాకా అన్ని ప్రయత్నాలు చేసింది. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ప్రతి పోరాటాన్నీ పత్రికల్లో, చానళ్లలో కనిపించకుండా అణచిపెట్టిన సందర్భాలకు లెక్కే లేదు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తెలంగాణ అస్తిత్వాన్ని , ఆత్మగౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేలా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పటిష్ఠ చర్యల వల్ల ఈ మీడియా సంస్థలు వెనక్కి తగ్గక తప్పలేదు. అయినప్పటికీ దాదాపు దశాబ్ద కాలం పాటు ఈ తెలంగాణ ద్రోహులంతా నివురుగప్పిన నిప్పులాగానే ఉన్నారు. ఇప్పుడు అధికార మార్పిడి జరిగిన మొదటి రోజు నుంచీ ఇన్నేండ్లు దాచుకున్న అక్కసునంతా వెళ్లగక్కుతున్నారు. 'ఇసుంట రమ్మంటే ఇల్లంతా నాదే' అంటున్నారు. పూటకో కొత్త కుట్రతో తెలంగాణను దోచుకొని ఆగం చేయడమే తక్షణ కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారాన్ని అడవి, వన్యప్రాణి పరిరక్షణ నుంచి కేవలం రాజకీయ సమస్యగా మార్చే కుట్ర ఇప్పుడు జరుగుతున్నది. రేవంత్ సర్కార్ బుల్డోజర్లతో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల అటవీ భూమిని నామరూపాల్లేకుండా చేసే ప్రయత్నం మొదలుపెట్టిన దగ్గరి నుంచి తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిన, పనిచేస్తున్న మీడియా సంస్థల ద్వారా ఈ కుట్రలు మరింత ఊపందుకున్నాయి. సాక్షాత్తు సుప్రీంకోర్టు 'కంచ గచ్చిబౌలి ఫారెస్ట్' అని ప్రస్తావించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటిలాగే అబద్ధాల ప్రచార అస్త్రాన్ని సంధిస్తూ వస్తున్నది. ఏప్రిల్ 16న కేసు విచారణ జరగనున్న నేపథ్యంలో కంచ గచ్చిబౌలిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించి నివేదిక ఇవ్వడానికి కేంద్ర సాధికార కమిటీ హైదరాబాద్‌కు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మూడు పార్టీలు కమిటీకి చుక్కలు చూపించాయని ఓ చానల్‌లో 'బర్నింగ్ టాపిక్' అనే ప్రోగ్రామ్‌లో కథనాలు ప్రదర్శించారు. ఇది ముమ్మాటికీ రాజకీయ అంశంగా ముద్ర వేసే కుట్రే. ఇందులో భాగంగానే ఒకవైపు పార్టీల వాదనలు అని చెప్తూనే, కాంగ్రెస్ మీద ఆరోపణలతో పాటు ఇందులోకి బీజేపీని లాగేసింది బీఆర్ఎస్ అనే తన ఉద్దేశాన్ని ఆపాదించే ప్రయత్నం చేసింది ఆ చానల్. దేశమంతటికి, జాతీయ మీడియాకు ఇది పర్యావరణ కోణంలో కనిపించగా.. తెలంగాణలో చాలా మీడియా సంస్థలకు ఇది రాజకీయ కోణంగా మాత్రమే ఎందుకు కనిపిస్తుందనేది అసలు ప్రశ్న. ఒకవైపు కంచ గచ్చిబౌలి భూములు ముమ్మాటికీ వర్సిటీకి చెందినవేనని సాధికార కమిటీ ఎదుట బీఆర్ఎస్ గట్టిగా వాదించిందని అంటూనే, మరోవైపు ఈ వ్యవహారంలో బీజేపీ మధ్యేమార్గంగా వర్సిటీ వైపు ఉందని ఎల్లో మీడియా చెప్పింది. భూములు యూనివర్సిటీకి చెందినవేననే మాటకు.. వర్సిటీ వైపు ఉండటానికి వ్యత్యాసం ఏంటో వాళ్లకే తెలియాలి. యూనివర్సిటీ వైపు బీజేపీ ఉండటమనేది మధ్యేమార్గం ఎలా అవుతుందో రాసిన వాళ్లకే తెలియాలి. బీజేపీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీద గట్టిగా పోరాడేది కానీ ఇక్కడ విచిత్రంగా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ మీదే బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని కవర్ చేయడానికి సదరు చానల్ గట్టిగానే ప్రయత్నించింది. రూ.10 వేల కోట్ల కుంభకోణం ఆరోపణలు కాంగ్రెస్‌తో పాటు తన మీదికి వచ్చేదాకా కంచ గచ్చిబౌలి భూముల విషయంలో బీజేపీ అంటీముట్టనట్టుగానే ఉందని ఇదే ప్రోగ్రామ్‌లో ఒక వ్యాఖ్య చేయడం కొసమెరుపు. మీడియా కథనాల్లో విశ్వసనీయతపై కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏదైనా కీలక సంఘటన జరిగినప్పుడు సంబంధిత డేటాను, డాక్యుమెంట్లతో సహా సంపాదించి వార్తలు ప్రసారం చేసే ఆ చానల్‌కు కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి డేటా, డాక్యుమెంట్లు కనిపించలేదా? లేక ఈ అంశాన్ని రాజకీయ అంశంగా మార్చడానికి వాస్తవాలు దాచిపెట్టారా? అనేది తెలియాల్సి ఉంది. కాంగ్రెస్ అనుకూల చానళ్ల విషయంలో ఈ సందేహానికి తావు లేదు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వ అజెండా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అజెండానే వాటి కార్యాచరణ కాబట్టి. బుల్డోజర్లతో చెట్లన్నీ నేలమట్టం చేయడం వల్ల ఆవాసాలు కోల్పోయి కుక్కల దాడుల్లో జింకలు ప్రాణాలు కోల్పోతుంటే.. దాన్ని కప్పిపుచ్చడానికి ఎండాకాలం నీళ్ల కోసం బయటికొచ్చి చనిపోతున్నాయని, హెచ్‌సీయూలో ఇదంతా సహజమని ఎల్లో మీడియా అబద్ధపు కథనాలు వండివారుస్తున్నది. బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునే నాటికి ఆ భూములు నిషిద్ధ జాబితాలోనే ఉన్నాయి. యాజమాన్య హక్కులు లేకుండానే టీజీఐఐసీ ఈ భూములను ఎట్లా కుదువపెట్టి రూ.10 వేల కోట్ల లోన్ తీసుకుందని, భూముల విలువను ఎకరం రూ.100 కోట్ల నుంచి రూ.75 కోట్లకు తగ్గించి, భారీ ఆర్థిక కుంభకోణం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధారాలతో సహా బయటపెట్టారు. అయితే కంచ అంటే గ్రేజింగ్ అని, పశువులు మేసే ప్రాంతమని, ఏండ్లుగా ఖాళీగా ఉండటం వల్ల చెట్లు పెరిగాయని మంత్రి శ్రీధర్‌బాబు తన అజ్ఞానాన్ని బయటపెట్టుకున్నారు. గతంలో ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో హామీలన్నీ అమలు చేశామని చెప్పారు. కానీ, తెలంగాణలో క్షేత్రస్థాయిలో హామీలు ఎంతవరకు అమలయ్యాయనేది ప్రజలకు తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చెప్పే మాటల్లో విశ్వసనీయత ఎంతనేది ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'నమ్మకొని అధికారము ఇస్తే నమ్మకము పోగొట్టుకుంటివి పదవి అధికారము బూని పదిలముగా తల బోడిజేస్తివి' అన్న మహాకవి కాళోజీ మాటలను ఇప్పుడు అక్షరాలా నిజం చేసి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ భూముల వ్యవహారం అటవీ, వన్యప్రాణులు, పర్యావరణం, హెచ్‌సీయూకు సంబంధించినది. దీన్ని దారిమళ్లించి, కేవలం రాజకీయ అంశంగా మారిస్తే అంతిమంగా నష్టం తెలంగాణ సమాజానికే. మరి లాభం ఎవరికి అంటే తెలంగాణ ద్రోహులకు, వ్యతిరేకులకు అనేది సుస్పష్టం.



# శతవసంతాల కుసుమాకరం రామరాజు



పల్లెపదాలలో, పామరజనాలలో పరిఢవిల్లిన సమాజ సంస్కృతుల్లోని మహత్త్వాన్ని దాక్షిణాత్య భాషల్లోనే ప్రప్రథమంగా వెలుగులోకి తెచ్చిన క్రాంతదర్శులు ఆచార్య బిరుదురాజు రామరాజు. అనాదృత వాఙ్మయంగా ఈసడించుకున్న జానపదాన్ని అందలాన్నెక్కించి అక్షరాభిషేకం చేసిన అమృతమూర్తులు వారు. జానపదం జ్ఞానపథం అంటూ వివిధ విశ్వవిద్యాలయాల్లో విశిష్ట పరిశోధన విభాగంగా విరాజిల్లుతూ నేటికి మూణ్నాలుగు వందలకుపైగా పరిశోధన గ్రంథాలు వెలువడడానికి నిస్సందేహంగా వారు చూపిన తోవయే రాజమార్గం. మరెన్నో సిద్ధాంత గ్రంథాలకు తెరిచిన ద్వారం వారి సిద్ధాంత గ్రంథం. ఎంత తరచి చూసినా తరగని గనిగా జానపదం ఇంకా ఇంకా విస్తరిస్తూనే ఉంది. తాళీదళ సంపుట ప్రకట కాంతారాలలో మూలుగుతున్న ప్రాచీన సంస్కృతాంధ్ర కావ్యాలనెన్నింటినో సేకరించి వెలుగులోకి తెచ్చిన పరిశోధన తత్పరులు వారు. సంస్కృత 'వసుచరిత్ర', శ్రీకృష్ణదేవరాయల 'జాంబవతీ పరిణయం', శ్రీనాథ కృత 'శివరాత్రి మహాత్యం' (పంచమాశ్వాసం), చింతలపల్లి ఛాయాపతి 'రాఘవాభ్యుదయం', సాయపనేని వెంకటాద్రి నాయకుని 'సకలజీవ సంజీవనం', మధురవాణి 'రామాయణసార తిలకం', కాకతీయ ప్రతాపరుద్రుని 'ఉషా రాగోదయం', వెల్లాల ఉమామహేశ్వరశాస్త్రి 'శృంగారశేఖర భాణం', 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' మొదలైనవాటిని తొలిసారిగా లోకానికి తెలియజేసిన పరిశోధక వతంసులు వారు. 'మరుగున పడిన మాణిక్యాల'ను 'చరిత్రకెక్కిన చరితార్థులు'గా మార్చగలిగిన వారి పరుసవేదితనం ఆశ్చర్యదాయకం. పారతంత్ర్య శృంఖలాబద్ధమైన సమాజంలో పుట్టి, కాంగ్రెస్ కార్యకర్తగా ప్రజా ఉద్యమాలలో చూపిన తెగువ, కనబరిచిన ఆసక్తి, సమాజ పరిణామ గమనాల పట్ల వారికున్న అవగాహనకు దర్పణం. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యాపకులుగా, ఆచార్యులుగా చూపిన దీక్షాదక్షతలు, కాకతీయ విశ్వవిద్యాలయం ఆవిర్భావ సమయంలో దాని రూపురేఖలను తీర్చిదిద్దిన వారి సామర్థ్యం.. దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయం. ప్రాచ్యవిద్వన్మహాసభల నిర్వహణలో, జానపద సదస్సులను, సారస్వత శిబిరాలను నడిపించిన తీరులో, పలు సాహిత్య సాంస్కృతిక సంస్థలకు పట్టుకొమ్మ అయి నిలిచిన రీతిలో వారి దార్శనికత సువ్యక్తం. వివిధ విశ్వవిద్యాలయ తెలుగుశాఖలకు పాఠ్యప్రణాళిక సంఘ సభ్యునిగా, పరీక్షకునిగా వారు చేసిన దోహదం అపూర్వం. సంస్కృత సాహిత్యానికి ఆంధ్రుల సేవను ఉగ్గడించినా, గీర్వాణాంధ్ర కావ్యాలను పరిష్కరించినా, ఉర్దూ-తెలుగు నిఘంటువులను నిర్మించినా, ఎన్నెన్నో పరిశోధనా పత్రాలను సమర్పించినా, ఎందరికో పర్యవేక్షకులై మార్గదర్శనం చేసినా ఇంకా ఎడతెగని సాహిత్యపిపాస వారిలో గోచరించి ఆశ్చర్యం గొలిపేది. మొదటి సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి టికెట్ లభించినా, జిల్లా పంచాయతీరాజ్ ఆఫీసర్‌గా ఉన్నతోద్యోగం వచ్చినా వాటిని తోసిరాజని అధ్యాపక వృత్తినే స్వీకరించడం తెలుగు భాషా సంస్కృతుల మీద, అధ్యయన అధ్యాపనల మీద వారికున్న ప్రగాఢ అభిమానానికి తార్కాణం. విద్యాభ్యాస కాలంలో, ఉద్యోగ నిర్వహణలో ఎవరికీ తలవంచని రాజసం, ఎవరినీ యాచించని ఆత్మాభిమానం, నిలబెట్టుకున్న ఆత్మగౌరవం సింహ సదృశంగా మెలిగిన విధానం అనితర సాధ్యం. అపూర్వాంశం. అఖిలభారత స్థాయిలో జాతీయ పరిశోధనాచార్యులుగా వారు పొందిన అరుదైన గౌరవం తెలుగునాట 'అద్వితీయమైనది', నిరుపమానమైనది. శివానంద విశిష్ట పౌరసన్మానం, అజో విభో కందాళ ప్రతిభామూర్తి సత్కారం, తెలుగు విశ్వవిద్యాలయ విశిష్ట పురస్కారం, రాజాలక్ష్మీ ఫౌండేషన్ సన్మానం, సీపీ బ్రౌన్ అకాడమీ సత్కారం మొదలైనవి వారు జీవితంలో పండించుకున్న ఉన్నతత్త్వానికీ, సాధించుకున్న ఉత్తమత్త్వానికీ ఎత్తిన జయపతాకలు. సాహిత్య పరిశోధనం, సామాజిక పరిశీలనం, వైయక్తిక జీవనం అంతిమ గమ్యం ఆధ్యాత్మికపుటంచులు చేరుకోవడమేనన్నది వారి జీవితం ద్వారా మనం నేర్చుకోవాల్సిన పాఠం. ఉద్యోగ విరమణ అనంతరం రెండున్నర దశాబ్దాలపాటు 'ఆంధ్రయోగుల సేవ'లో వారు జీవితాన్ని కర్పూరంలా కరిగించుకొన్న తీరు అనితర సాధ్యం. ఏడు సంపుటాలలో 500 దాకా ఆంధ్రయోగుల జీవిత విశేషాలు, వారు చూపిన లీలలను సేకరించి, అక్షరీకరించి అందించిన వారి శ్రమ నాన్యతో దర్శనీయం. నవవిధ భక్తుల్లో స్మరణభక్తికి నిదర్శనం ఈ 'ఆంధ్ర యోగుల' సంపుటాలు సత్యసాయి పాదపద్మాల చెంత సమర్పించుకున్న వారి జీవితం ధన్యం, వారి రచనావ్యాసంగం ధన్యతమం. 1983లో ఎంఏ విద్యార్థిగా చేరిన నన్ను వారు చేరదీసిన తీరు, అజీవం ప్రదర్శించిన వాత్సల్యం ఎంతో అపురూపమైనవి. 1984లో వారి షష్టిపూర్తి ఉత్సవంలో కార్యకర్తగా పనిచేసిన నాకు, వారి అంతిమయాత్రలో చిట్ట చివరిదాకా నిలిచి అశ్రునివాళి అర్పించిన నాకు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుని హోదాలో అధికారికంగా వారి శతజయంతి ఉత్సవంలో అంజలి ఘటించే సౌభాగ్యం సిద్ధించడం నిజంగా నాకు ఆనందదాయకం.

# రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుంది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగను రోజూ సేవించడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..**

మజ్జిగ ప్రొ బయోటిక్ ఆహారాల జాబితాకు చెందినది. అందువల్ల మజ్జిగను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల మజ్జిగను రోజూ సేవిస్తే ఎముకలు, దంతాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది.

**బరువు తగ్గేందుకు..**

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి మజ్జిగ మంచి ఆహారం అని చెప్పవచ్చు. మజ్జిగలో ప్రోటీన్లు ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. పెరుగుతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తాగితే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహార్ తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగను తాగడం వల్ల వేసవిలో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..**

మజ్జిగలో అనేక ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు మజ్జిగను సేవిస్తుంటే ప్రయోజనం ఉంటుంది. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మజ్జిగలో ఉండే రైబోఫ్లేవిన్ లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో లివర్‌లో ఉండు వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు రోజూ మజ్జిగను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. చర్మ సంరక్షణకు కూడా మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే డ్యామేజ్ అయిన చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ఇలా మజ్జిగను రోజూ సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

## మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె ప్రకటించిన యూఎఫ్‌బీయూ




ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వకపోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్ ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

### ఎస్1-ఈ స్కూటర్‌పై రూ.26,750 డిస్కౌంట్



ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..హోలీ పండుగను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. హోలీ ఫ్లాష్ సేల్‌తో ప్రారంభించిన ఈ ఆఫర్ల కింద ఎస్1 ఈ-స్కూటర్లపై రూ.26,750 తగ్గింపునిస్తున్నది. అలాగే ఎస్1 ఎక్స్౦(జనరేషన్ 2)పై రూ.22 వేలు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. దీంతో ఈ రెండు మాడళ్ల ప్రారంభ ధరలు రూ.89,999, రూ.82,999కి దిగివచ్చాయి. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 17 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. దీంతోపాటు మిగతా ఎస్1 స్కూటర్లపై కూడా రూ.25 వేల డిస్కౌంట్ ఇస్తున్నది. ప్రస్తుతం సంస్థ మూడు రకాల స్కూటర్లను విక్రయిస్తుండగా, ఇవి రూ.69,999 నుంచి రూ.1,79,999 ధరల శ్రేణిలో లభిస్తున్నాయి. వీటితోపాటు కొత్తగా ఓలా స్కూటర్లను కొనుగోలు చేసిన వారికి రూ10,500 వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో రూ.2,999 విలువైన మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్, రూ.14,999 విలువైన వారెంటీని రూ.7, 499కి అందిస్తున్నది. వీటిలో ఎస్1 ప్రోం మాడల్ రూ.1,59,999 నుంచి రూ.1.85 లక్షల మధ్యలో లభించనుండగా, ఎస్1 ప్రో మాడల్ రూ.1,29,999 నుంచి రూ.1,54, 999, ఎస్1 ఎక్స్ మాడల్ రూ.89,999 నుంచి రూ.1,19,999 మధ్యలో ధర నిర్ణయించింది.

## బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు!




బీమా ప్రీమియం చెల్లింపుదారులకు త్వరలో ఊరట లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీమా ప్రీమి యం వసూళ్లపై విధిస్తున్న జీఎస్టీని తగ్గించే విషయంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ విషయంపై బీమా నియంత్రణ మండలి ఐఆర్‌డీఏఐ సూచనలు చేయాలని జీఎస్టీ కౌన్సిల్ ఆదేశించినట్లు తెలుస్తున్నది. ఈ నిర్ణయానికి అనుగుణంగా వచ్చే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే రేట్ల తగ్గింపుపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. మే, జూన్ నెలలో జీఎస్టీ కౌన్సిల్ సమావేశంకాబోతున్నది. ప్రస్తుతం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వసూళ్లపై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని తగ్గించాలనే ప్రతిపాదనపై గత కొన్నేండ్లుగా చర్చలు జరుగుతున్నప్పటికీ ఇంకా కొలిక్కిరాలేదు. ఈ సారి కొలిక్కిరానున్నట్లు, ఎంతమేర తగ్గించేదానిపై చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వవర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. ప్రీమి యం వసూళ్లపై జీఎస్టీని సున్నా లేదా 5 శాతం లేదా 12 శాతానికి తగ్గించే అవకాశాలున్నాయి. కానీ, ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను బీమా రంగ ప్రతినిధులు కలుసుకొని 12 శాతం విధించాలని సూచించారంట. పలువురు రాష్ట్ర మంత్రులు కూడా 5 శాతం విధించాలని ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ఐఆర్‌డీఏఐ..బీమా రంగ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నది. త్వరలో జీఎస్టీ కౌన్సిల్‌కు ఒక నివేదికను సమర్పించనున్నది.

## ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో హైదరాబాదీ



హైదరాబాద్‌కు చెందిన వ్యాపారవేత్త అకిన్ అనలిటిక్స్ సీఈవో, ఫౌండర్ జానకి పులపర్తి.. ఫోర్బ్స్ 40 అండర్ 40 జాబితాలో చోటు దక్కించుకున్నారు. కృత్రిమ మేధస్సుతో నడిచే డ్రోన్లను తయారు చేసే సంస్థకు ఆమె నాయకత్వం వహిస్తున్నారు. రక్షణ, వ్యవసాయం, ఇండస్ట్రియల్స్ రంగాల్లో పరిశోధనలు గావించారు. అలాగే 15 వేల మంది స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు డ్రోన్ల పైలెట్లుగా తీర్చిదిద్దారు.

# రాబోయేది కోతల కాలమే!

**ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు**

**వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు**

**ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే**

**తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి**




రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది. ఇలా ఈ ఏడాది కనీసం 75 బేసిస్ పాయిట్కంట్లైనా రెపోరేటు తగ్గుతుందన్న విశ్వాసాన్ని వెలిబుచ్చుతున్నది.

### 4.7 శాతానికి ద్రవ్యోల్బణం

ద్రవ్యోల్బణం అదుపులోకి వస్తుండటం వడ్డీరేట్ల కోతలకు కలిసొస్తున్నదని ఎస్బీఐ రిసెర్చ్ చెప్తున్నది. ఈ జనవరి-మార్చిలో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.9 శాతానికి తగ్గవచ్చని, మొత్తం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) 4.7 శాతానికి పరిమితం కావచ్చని పేర్కొంటున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2025-26) సైతం 4-4.4 శాతం శ్రేణిలోనే ఉండవచ్చంటున్నది. దీంతో ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిలోనే ద్రవ్యోల్బణం గణాంకాలుండటం వల్ల వడ్డీరేట్ల కోతలను ఇంకా ఆశించవచ్చని అంటున్నది. ఈ ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు నెలల కనిష్ఠాన్ని తాకుతూ 3.6 శాతంగా నమోదైన సంగతి విదితమే. ఆహారోత్పత్తులు, శీతల పానీయాలు, కూరగాయల ధరలు తగ్గడమే ఇందుకు కారణమని కేంద్ర ప్రభుత్వం చెప్తున్నది.

### బ్యాంకులపైనే ఆధారం

ఆర్బీఐ రెపోరేటును తగ్గించినా.. దానికి అనుగుణంగా బ్యాంకులు తామిచ్చే రుణాలపై వడ్డీరేట్లను తగ్గించకపోతే రుణగ్రహీతలపై భారం అలాగే ఉంటుందని, మార్కెట్‌లో కొనుగోలు శక్తి పెరగదని నిపుణులు చెప్తున్నారు. ఆర్బీఐ కూడా ఇటీవలికాలంలో ఇదే ఆందోళనను వ్యక్తం చేస్తూ వడ్డీరేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని కస్టమర్లకు ఇవ్వాలని తరచూ సూచిస్తున్నదీ చూస్తూనే ఉన్నాం. రుణాలపై వడ్డీరేట్లు తగ్గితే ఈఎంఐల భారం దిగుతుంది. ఇది రియల్టీ, ఆటో, కన్స్యూమర్ గూడ్స్ తదితర రంగాల్లో సేల్స్‌ను పెంచుతుంది. మొత్తానికి వచ్చే ఆర్బీఐ ద్రవ్యసమీక్షలపై అటు రుణగ్రహీతలు, ఇటు వ్యాపార-పారిశ్రామిక వర్గాలకు, మరోవైపు బ్యాంకులకు పెద్ద ఎత్తునే అంచనాలున్నాయని చెప్పవచ్చు.

### కోతలకు ట్రంప్ సెగ

దేశీంగా ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చినా ఆర్బీఐకి వడ్డీరేట్ల తగ్గింపునకు మరో అడ్డంకి ట్రంప్ రూపంలో వచ్చిపడుతున్నది. అంతర్జాతీయ వాణిజ్యంలో సుంకాల పోరుకు కాలుదువ్వుతున్న అగ్రరాజ్యాధినేత.. భారత్‌పైనా వచ్చే నెల నుంచి అధిక సుంకాలు పడుతాయని హెచ్చరిస్తున్నది తెలిసిందే. ఇదే జరిగితే అమెరికా నుంచి దిగుమతయ్యే వస్తూత్పత్తుల రేట్లు అమాంతం పెరగడం ఖాయమే.

# వామ్మో బంగారం ధర ఇంత పెరిగిందా మహిళలకు దిమ్మదిరిగే షాక్











బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది.

1 / 5

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

2 / 5

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

3 / 5

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

4 / 5

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

# సెన్సెక్స్ 1,05,000?



**ఈ ఏడాది డిసెంబర్‌కల్లా చేరవచ్చు**

**మోర్గాన్ స్టాన్లీ అంచనా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఉరుముతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు ఒకడుగు ముందుకు, నాలుగడుగులు వెనుకకు అన్నట్టున్నాయి. భౌగోళిక-రాజకీయ ఉద్రికత్తలు ఆందోళనల్ని రేకెత్తిస్తుంటే.. మదుపరులు స్టాక్స్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. భారతీయ పరిస్థితులూ ఇందుకు మినహాయింపు కాదు. అయినప్పటికీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఈ ఏడాది ఆఖరుకల్లా లక్ష మార్కును దాటి 1,05,000 వద్దకు వెళ్తుందన్న ఓ తాజా అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నది. అవును.. మోర్గాన్ స్టాన్లీ వేసిన ఈ అంచనా ట్రేడ్ వర్గాల్లో హల్‌చల్ చేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం సెన్సెక్స్ ఉన్న స్థాయితో చూసినైట్టైతే.. మోర్గాన్ స్టాన్లీ అంచనా 41 శాతం అధికం మరి. గురువారం 74వేల మార్కునూ కోల్పోయింది. ఈ క్రమంలో ఏకంగా లక్ష స్థాయిని దాటేస్తుందని మోర్గాన్ స్టాన్లీ చెప్పడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ట్రంప్ టారిఫ్ భయాలతో ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలనే చవిచూస్తున్నాయి. అప్పుడప్పుడు పెరిగినా.. ఆ తర్వాత వచ్చే నష్టాలు ఆ ఆనందాన్ని దూరం చేస్తున్నాయి. అయితే పరిస్థితులన్నీ చక్కబడుతాయన్నట్టుగా మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. దీంతో మదుపరుల్లో కొత్త ఆశలు చిగురించే వీలుందని స్టాక్ బ్రోకర్లు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### 74వేల దిగువకు సెన్సెక్స్

రియల్టీ, ఐటీ, వాహన రంగ షేర్లలో గురువారం భారీగా విక్రయాలు జరగడంతో వరుసగా ఐదోరోజూ సూచీలు నష్టపోయాయి. 200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ 74 వేల దిగువకు పడిపోయింది. చివరకు 73,828.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు కోల్పోయి 22, 397.20 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోతున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com